
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 09, నవంబర్ 2025 | 16 పేజీలు




2లో...

## యాదగిరి లక్ష్మి నర్సింహ స్వామి వారి ఆలయన్ని ఈఓ

# ఆకస్మిక తనిఖీ

యాదగిరిగుట్ట, నవంబర్ 8,ప్రభాతవార్త

యాదగిరి లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయాని ఈ ఓ వెంకట్రావ్ ఐ ఏ ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసారు అందులో భాగంగా శనివారం ఉదయం 4గం. 30ని లకు ఆలయంకు చేరుకొని ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పనులు



# అడుగడుగునా.. అడ్డంకులు

## వరి కోతలకు యంత్రాల కొరత

పొలాలను కాపాడుకునేందుకు రైతులు అవస్థలు

ఒకవైపు కూలీల, మరోవైపు యంత్రాల కొరత

తల పట్టుకుంటున్న అన్నదాత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
వానాకాలం వరి సాగు చేసినప్పటి నుంచి అన్నదాతకు కలిసి రావడం లేదు. అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతుండడంతో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ సంవత్సరం అధిక వర్షాలు రైతులను తీవ్రంగా నష్టపరిచాయి. మరోవైపు యూరియా కొరత సెప్టెంబర్ వరకు కొనసాగింది. బస్తా యూరియా కోసం గంటల తరబడి సహకార సంఘాల ముందు క్యూలో నిలబడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. యూరియా కొరత కూడా రైతులను నష్టపరిచింది. వాతావరణంలో మార్పుతో వరి పైర్లకు పలు రకాల తెగుళ్లు సోకాయి. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేసి అదుపులోకి తెచ్చుకున్నారు. పెట్టుబడి పెరిగినప్పటికీ వెనకడుగు వేయకుండా పంటలను కాపాడుకునేందుకు ఎన్నో తంటాలు పడ్డారు.

యూరియా కొరతను అధిగమించిన రైతన్న తెగుళ్ల నివారణలో కూడా విజయం సాధించారు. ఆశించిన పంట దిగుబడి వస్తుందని సంతోష పడుతున్న సమయంలో ఒక్కసారిగా మొంథా తుఫాన్ రైతాంగాన్ని నట్టేట ముంచింది. తుఫాను తాకిడికి వరదలు వచ్చి వరి పొలాలన్నీ నేలకొరిగాయి. పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది. జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి పరిహారం మంజూరుకు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. పరిహారం వస్తుందని రైతాంగం ఎదురుచూస్తుంది. తుఫానుకు తడిసిన, నేలకొరిగిన వరి పైర్లు తడిసి ముద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎండ పొడ రావడంతో వరి పైర్లను ఆరబెట్టారు. ఈ నేపథ్యంలో ఒకవైపు కూలీల కొరత మరోవైపు యంత్రాల కొరత రైతాంగాన్ని వేధిస్తుంది.




2 లో..


16వ పేజీలో..

# జోరుగా.. ఇసుక దందా

## పట్టించుకోని అధికారులు

మోతె, ప్రభాతవార్త

మోతె మండలంలో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా జరుగుతుంది. ఇసుక తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు ... మండలంలో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలు చందంగా సాగుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలేరు వాగులో చేరిన ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది. మండలం లో కూడలి, రంగాపురం తండా, రావికుంట తండా, నరసింహపురం, ఉర్లుగొండ, తుమ్మగూడెం అన్నారిగూడెం గ్రామాల వెంబడి పాలేరు వాగు ప్రవహిస్తుంది.

### అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు .. వెంకన్న ,తహశీల్దార్ ,మోతె

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ వెంకన్న అన్నారు. పాలేరు వాగులో ఇసుక రవాణకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఎవరినైనా ఉపేక్షించేదని, అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




3వ పేజీలో..

# డివైడర్‌ను ఢీకొట్టి.. ఇన్నోవా దగ్ధం

చిట్యాల రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త :

నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామశివారులో జాతీయ రహదారిపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాదుకు చెందిన ప్రకాష్ పటేల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇన్నోవా కారులో హైదరాబాదు నుంచి చైన్నె కు బయలుదేరారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారుకు రాగానే యూటర్న్ వద్ద తెల్లవారుజామున

# అడుగడుగునా అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి..)

యంత్రాలు దొరకకపోవడంతో వరి పొలాలను కోయలేకపోతున్నారు. కూలీలు ఏమో దొరకడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తొమ్మిది లక్షలకు పైగా ఎకరాలలో వరి సాగు చేశారు. తుఫానుకు ముందు 30 శాతం వరకు వరి కోతలు కోశారు. ధాన్యం తడిసింది. తడిసిన వరి పైర్లను ఆరబెడుతూ నష్టం జరగకుండా చూసుకుందామని రైతులు ప్రయత్నిస్తుండగా యంత్రాల కొరతతో నాన అవస్థలు పడుతున్నారు. యంత్రాలు కావాలని పది రోజులు ముందుగా చెప్పినప్పటికీ వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. వరి కోత యంత్రాలు తక్కువగా ఉండడము ఒకేసారి పొలాలన్నీ కోసేందుకు రావడంతో యంత్రాలు దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి. యంత్రాల ఏజెంట్లు గతంలో 10 వరకు యంత్రాలను అందుబాటులో ఉంచేవారు. ప్రస్తుతము నాలుగు నుండి ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండటం ఇబ్బంది కలిగిస్తుంది. సరిపడే యంత్రాలు లేకపోవడం రైతులను నిరాశకు గురిచేస్తుంది. నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర ప్రాంతాలలో ముందస్తుగా వరి కోతలు ఉండేవి. అక్కడ వరి కోతలు పూర్తికాగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాకు యంత్రాలు వచ్చేవి. ఈసారి వానాకాలం సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వరి నాట్లు వేశారు. పొలాలన్నీ ఒకేసారి కోతకు రావడంతో యంత్రాల కొరత ఏర్పడ్డది. మరో 10 రోజులు గడిస్తేనే యంత్రాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని అన్నదాత అంటున్నారు. తుఫాను దెబ్బకు పొలాలన్నీ నేల కొరగడంతో ఎకరం పొలం కోయడానికి రెండు నుంచి రెండున్నర గంటల సమయం పడుతుంది. పొలాలు నేలకొరగడం సమస్యగా మారింది. వరి కోతలకు సమయం తీసుకుంటుంది. ఆలస్యమైతే తిరిగి తుఫాను వస్తే సమస్య మొదటికి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మొంథా తుఫాను కారణంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 61 మండలాల్లోని 571 గ్రామాల్లో 89,773 ఎకరాలలో వరి పంట నష్టం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం జరిగిన నష్టాన్ని అధికారులు ప్రభుత్వానికి పంపారు. సూర్యాపేట జిల్లాలోని 237 గ్రామాలలో 54,008 ఎకరాలలో, నల్గొండ జిల్లాలోని 310 గ్రామాలలో 35,487 ఎకరాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 24 గ్రామాలలో 280 ఎకరాలలో వరి పొలాలు నీట మునిగాయి. నేలకు వరిగాయి. కొన్నిచోట్ల మొక్కలు కూడా వచ్చాయి. ఎండకు వరి పొలాలను ఆరబెడుతున్నారు. కొన్నిచోట్ల అధిక కూలి చెల్లించి కూలీలతో వరి కోతలు కోయిస్తున్నారు. అందుబాటులో లేకపోవడంతో పక్క జిల్లాల నుండి, మండలాల నుండి కూలీలను రప్పిస్తున్నారు. రైతులు పడుతున్న బాధలు అన్నీ ఇన్ని కావు. పంట చేతికి వచ్చేంతవరకు ఆందోళన చెందుతున్నారు. ఏమాత్రం వర్షం కురిసిన పరిస్థితి తిరిగి యధాస్థితికి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు పత్తి రైతులు మరోవైపు వరి సాగు చేసిన రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. వ్యవసాయంపై కొండంత ఆశలు పెట్టుకున్న వారికి నిరాశే ఎదురయింది.

# యాదగిరి లక్ష్మి నర్సింహ స్వామి వారి ఆలయన్ని ఈఓ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి..)

స్వయంగా పరిశీలించారు.ఆదేవిధంగా సెల్ ఫోన్స్ భద్రపరచు కౌంటర్ ను తనిఖీ చేసి వాటి భద్రతను కనుకున్నారు,నిజాభిషేకంలో పాల్గొనే భక్తులతో సౌకర్యముల విషయమై స్వయంగా అడిగి తెలుసుకునారు, నిజాభిషేకంలో పాల్గొనే భక్తులకు ఆలయంలో గల ఆంజనేయ స్వామి దర్శనం ముందుగానే చేసుకునే విధంగా చర్యలు తీసుకోమని అధికారులకు తెలిపారు.అదేవిధంగా కొండ క్రింద గల లక్ష్మీ పుష్కరిణి పరిశీలించి దానిలో వున్న నీటి నాణ్యతను స్వయంగా టీడీఎస్ వాటర్ టెస్టింగ్ మీటర్ తో పరిశీలించి వాటిలో నాణ్యత కలిగి యున్నవి, అయినా నిరంతరం ఫిల్టరింగ్ చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .రాత్రి సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండుటకు గాను అదనముగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. తదుపరి కళ్యాణ కట్ట పరిశీలించి స్వామివారి భక్తులు సమర్పించే తలనీలాలకు ఉపయోగించె బ్లేడ్ల నాణ్యత పరిశీలించారు. భక్తులు సమర్పించే తలనీల సమయంలో నాయి బ్రాహ్మణ సిబ్బంది అధికంగా డబ్బులు చెల్లించమని కోరిన యెడల సంబంధికులపై చర్యలు తీవ్రంగా తీసుకోబడుతుందని హెచ్చరించారు. కళ్యాణకట్ట హాల్ నందు భక్తులు నాయి బ్రాహ్మణ సిబ్బందికి ఎలాంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని,ఆదెవిధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులను ఆదేశించడమైనది.



# 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

**జిల్లాలో ఎక్కడా గన్నీ సంచుల కొరత లేదు**

**అదనపు కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 8 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు సరఫరా చేస్తున్నామని!! అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025!!ధాన్యం కొనుగోలుకు!! సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు.!! జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే!!గన్ని సంచులు అందించడం జరుగుతుందని, రైతుల ఇంటి వద్దకు గన్ని సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ చేశామని అన్నారు. గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామని, గన్ని సంచులకు జిల్లాలో ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎరుపెక్కిన పాతర్లపాడు

**కమ్యూనిస్టులను అంతం చేయాలనుకుంటే కాలగర్భంలో కలిసిపోతారు...**

**చేతకాని దద్దమ్మలు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నరు...**

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలు ...**

**ఖాకీలు చొక్కాలు విప్పి కాంగ్రెస్ చొక్కాలు తొడుక్కోండి ..**

**తొమ్మిది రోజులైనా హంతూకులను పట్టుకోకపోవడం ఏంటి ...?**

**ఊళ్లో దొంగలను వదిలి బయట ప్రాంతాల్లో విచారణ ఏంటి రామారావు ఆశయ స్ఫూర్తితో కార్యకర్తలు పనిచేయాలి..**

**సామినేని సంస్మరణ సభలో రాఘవులు తమ్మినేని జాన్ వెస్లీ**

**చింతకాని, ప్రభాతవార్త నవంబర్ 8**

కమ్యూనిస్టులను అంతం చేయాలనుకుంటే కాలగర్భంలో కలిసిపోతారని వెనుక చరిత్ర చూస్తే అర్థమవుతుందని సిపిఎం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు బివి రాఘవులు పేర్కొన్నారు. మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ సర్పంచ్ సామినేని రామారావు సంస్మరణ సభకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో చేతగాని దద్దమ్మలు ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు రామారావు ను అక్టోబర్ 31వ తేదీన తెల్లవారుజామున వాకింగ్ చేసి సేద తీరుతున్న క్రమంలో దుండగులు హత్య చేసి చంపటం జరిగిందని, అలా జరిగి తొమ్మిది రోజులు గడిచిన గాని హంతకులను పట్టుకొని శిక్షి ంచాల్సిన పాలకులు ప్రత్యేకంగా నియోజకవర్గానికి శాసనసభ్యుడుగా రాష్ట్రంలో డిప్యూటీ సీఎం గా ఉన్న భట్టి విక్రమార్క కళ్ళు లేని కబోది ల వ్యవహరిస్తు ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. దోషులను ,దొంగలను, రౌడీలను ,గూండాలను శిక్షి ంచి ప్రజల ముందు నిలబెట్టవలసిన ప్రభుత్వ పాలకులు దొంగలకు కొమ్ముగాస్తున్నారని ఆయన అన్నారు

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పాలకులు...**
**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**

దేశంలో ,రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పాలకులు ఖుని చేస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ,మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం తెలిపారు సామినేని రామారావు సంస్మరణ సభకు హాజరైన ఆయన మాట్లాడుతూ పాతర్ల పాడు గ్రామాన్ని ఎర్రజెండా కోటగా మార్చిన ఘనుడు సామినేని రామారావు అన్నారు గ్రామంలో నిర్బంధాలు,అన్యాయాలు,దోపిడీలు నడుస్తున్న కాలంలో దోపిడీదారులకు ఎదురెడ్డి పోరాడిన వ్యక్తి రామారావు అన్నారు ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారంకోసం ప్రశ్నిస్తుంటే ప్రశ్నించే వాళ్లను అంతం చేయాలని చూస్తే తిరగబడి తోలు తీస్తామని హెచ్చరించారు. హత్య వెనక ఎవరున్నా గాని తప్పించుకోలేరని శిక్ష పడే వరకు ప్రజలు గమనిస్తూనే ఉంటారన్నారు జిల్లాలో కమ్యూనిజాన్ని కమ్యూనిస్టులను కూకటివేళ్లతో పెకిలించాలని చూసిన కుక్క మూతి పిందలను తుంచేయడం జరిగిందన్నారు రామారావు మరణం ఒట్టిగా పోదని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని ఆయన ఆశయం కోసం ప్రతి కార్యకర్త పనిచేసే ఎర్రజెండా ఎగరవేయాలన్నారు

**భట్టికి సి.పి జీతగాడు గా పనిచేస్తున్నాడు: రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

దొంగలకు ,రౌడీలకు, గూండాలకు కాపలా కాస్తున్న పోలీసులు ఖాకి చొక్కాలు ఇప్పి కాంగ్రెస్ చొక్కాలు తోడుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సూచించారు సామినేని రామారావు హత్య జరిగి తొమ్మిది రోజులు గడిచిన గాని ఇంతవరకు హంతకులను పట్టుకోకుండా కుటుంబ సభ్యులను వేధిస్తున్నారని ఆయన అన్నారు హత్యకేసును తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ నాయకులు రకరకాలుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఖమ్మం సీపీ జీతగాడుగా పనిచేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు మీకు చేతకాకపోతే మాకు చేతకావడం లేదని ఒప్పు కోండి కమ్యూనిస్టు కార్యకర్తలకు మేము పిలిపిస్తామని భూమి మీద ఎక్కడున్నా దుండగులను పట్టుకొని అంతం చేస్తామని ఆయన తెలిపారు సుపారి గ్యాంగు ను ప్రోత్సహిస్తూ సిపిఎం పార్టీ ఉండకూడదని భావిస్తే నడి నెత్తిన ఎర్రజెండా ఎగురుతుందని ఆయన అన్నారు దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడి అనేక మంది త్యాగాల వలన విరబూసిన జెండా ఎర్రజెండా అని ఆయన అన్నారు కత్తిపోట్లకు భయపడేది లేదని సిపిఎం కార్యకర్తలు తిరగబడితే పల్లెలో ఎవరు తిరగరని ఆయన హెచ్చరించారు ఇప్పటికైనా నిష్పక్షపాతంగా విచారించి దోషులను వెంటనే అరెస్టు చేయకపోతే జరుగు పరిణామాలకు పోలీసుల బాధ్యత వహించాలన్నారు

**భట్టి నందిని అరాచకాలు పేట్రేగిపోతున్నాయి : పోతినేని**

నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆయన సతీమణి నందిని అరాచకాలు పెట్రేగి పోతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు సామినేని రామారావు సంస్మరణ సభకు హాజరైన పోతినేని మాట్లాడుతూ దళితుల గుండెల్లో వారి జీవితాల్లో వెలుగుల నింపినటువంటి మహానుభావుడు సామినేని రామారావు అన్నారు గ్రామంలో నిరుపేదలకు భూములు ఇచ్చి వాటిల్లో ఇల్లు నిర్మించి గ్రామానికి రహదారులు వేసి అభివృద్ధి పదంలో నాలుగు దశాబ్దాలు పాటు పరిపాలించిన ఘనత రామారావుకి దక్కుతుందన్నారు నియోజకవర్గంలో అడిగితే ,ప్రశ్నిస్తే ,ఎదిరిస్తే అట్టి వారినీ కాంగ్రెస్ నాయకులు టార్గెట్ చేసి వారిని అంతం చేసేందుకు సుఫారి గ్యాంగులను ప్రోత్సహించి భట్టి విక్రమార్క కమ్యూనిస్టులను చంపటానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆయన అన్నారు పేదరిక నిర్మూలన రాష్ట్రంగా దేశంలోనే ఆదర్శంగా సిపిఎం పరిపాలిస్తున్న కేరళ రాష్ట్రాన్ని చూసి సిగ్గు తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు శాంతి కరమైన పల్లెల్లో కాంగ్రెస్ నాయకులు చేసి అరాచకాలు అరికట్టకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఇచ్చి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇవ్వాలని చెప్పటం సిగ్గుగా ఉందన్నారు దొంగలు ఊళ్లో దర్జాగా తిరుగుతుంటే స్వయంగా రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదు చేస్తే వాళ్లను వదిలేసి బయట ఎక్కడో తిరిగి విచారిస్తే ఎక్కడ దొరుకుతారని ఉన్న దొంగలను వదిలిపెట్టి బయట తిరిగితే ప్రయోజనం ఏముంటుందో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు బోనకల్లు చింతకాని మండలాలలో రౌడీలను పెంచి పోషిస్తున్న భట్టి విక్రమార్కకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు పథకం ప్రకారం రాజకీయ కుట్ర చేసి హత్య చేసినా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని చేయకపోతే పోలీస్ కార్యాలయాలను ముట్టడించి కదలనివ్వమని పోలీసులను హెచ్చరించారు...

తొలుత పాతర్లపాడు గ్రామశివారు నుంచి ప్రధాన కూడలి మధ్య భారీ ర్యాలీ నిర్వహించి సమస్మరణ సభ ప్రాంగణానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం ,కొత్తగూడెం జిల్లా కార్యదర్శిలు నున్న నాగేశ్వరరావు , మచ్చ వెంకటేశ్వర్లు ,న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి మధు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు రాష్ట్ర మహిళా నాయకురాలు బుగ్గ వీటి సరళ , మధిర, ఖమ్మం డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాలరావు, విక్రం,జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, కళ్యాణపు వెంకటేశ్వర్లు, బండి రమేష్ దొండపాటి నాగేశ్వరరావు, బండి పద్మ, బోనకల్ ,చింతకాని మండల కార్యదర్శులు రాచబంటి రాము ,కిలారి సురేష్ , నాయకులు కొండ్రు జానకి రామయ్య కాటబత్తిన వీరబాబు, అచ్చయ ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు కార్యకర్తలు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు

# మత్తు మాత్రలు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

### గంజాయి మత్తు పదార్ధాలు విక్రయిస్తే కఠిన చర్యలు
### డీ ఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ: నవంబర్ 8, ప్రభాతవార్త,** ఏపీ లోని పల్నాడు జిల్లా కారంపూడిలో ఓ మెడికల్ షాప్ నుంచి మత్తు మాత్రలు తెచ్చి విక్రయిస్తున్న ఇద్దరు యువకులతో పాటు మెడికల్ షాప్ నిర్వాహకుడిని శనివారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం....పట్టణంలోని సీతారాం పురం కాలనీకి చెందిన మచ్చ నవీన్, నక్క మహేష్ అనే ఇద్దరు యువకులు గంజాయి మత్తు పదార్ధాలకు బానిసలుగా మారారు. కొద్ది రోజులుగా పోలీసు లు గంజాయి పై ఉక్కు పాదం మోపడంతో మత్తు కోసం స్పాష్మో ప్రాక్సవన్ ప్లస్ అనే మత్తు మాత్రలకు అలవాటు పడ్డారు. వైద్యుడి ప్రిస్కిప్షన్ లేకుండా మాత్రలు విక్రయించక పోవడంతో ఏపీ లోని పల్నాడు జిల్లా కారంపూడిలోని వీరభద్ర మెడికల్ షాప్ నుంచి వాటిని కొని తెచ్చి మత్తుకోసం వాడే వారు. 8 టాబ్లెట్లు ఉండే ఒక్కో స్ట్రిప్ రూ. 150 లకు కొనుగోలు చేసిన టాబ్లెట్లను వీరిద్దరూ వినియోగించడంతో పాటు అధికధరలకు ఇతరులకు విక్రయిస్తు న్నారు. శనివారం తెల్లవారు జామున ఈదులగూడ చౌరస్తా వద్ద తనిఖీ చేస్తుండగా రెండు కవర్ల తో అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరితో పాటు మెడికల్ షాప్ నిర్వాహకుడు శెట్టి హనుమంత రావులు పట్టుబడగా తహసీల్దార్ ఎదుట పంచ్ ల సమక్షంలో అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 288 మత్తు మాత్రలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్న డీ ఎస్పీ మెడికల్ షాప్ యజమాని శెట్టి జయ రామచంద్ర ప్రసాద్ పరారిలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డి జీ పి ఆదేశాల మేరకు గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల పై ఉక్కు పాదం మోపు తున్నామన్నారు. ఎవరైనా నిషేధిత గంజాయి, మత్తు పదార్ధాలు వినియోగించినా విక్రయించినా, తరలించినా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. నిందితులను గుర్తించడంలో చాక చక్యంగా వ్యవహరించిన ఒన్ టౌన్ సీఐ నాగభూషణ రావు, ఎస్సై సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజా రాం, కానిస్టేబుల్లు వీరబాబు, నర్సింహా, ప్రసాద్, శ్రీను, హుస్సేన్ లను అభినందించారు.

# డివైడర్ ను ఢీకొట్టి పల్టీ కొట్టిన ఇన్నోవా... హైవేపై దగ్ధం

**చిట్యాల రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త :**





నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామశివారులో జాతీయ రహదారిపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాదుకు చెందిన ప్రకాష్ పటేల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇన్నోవా కారులో హైదరాబాదు నుంచి చైన్నై కు బయలుదేరారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారుకు రాగానే యూటర్న్ వద్ద తెల్లవారుజామున డివైడర్ ను ఢీ కొట్టి పల్టీ కొట్టి అవతలి వైపు రోడ్డుపై అడ్డుగా పడింది. దీంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో ఉన్నవారు గమనించి వెంటనే బయటకి వచ్చారు. ప్రమాదం చోటు చేసుకున్న కారులో 8 మంది ఉండగా ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. స్థానికంగా ఉన్నటువంటి వాహనదారులు కారు పల్టీ పడిన వెంటనే కారులో ఉన్నవారికి సహాయం అందించడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పటికే కారులో మంటలు చెలరేగుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శకటం వచ్చేలోగా కారు పూర్తిగా దగ్ధమైంది. ఈప్రమాదంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై





అడ్డంగా పడడంతో అక్కడ కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్ హెచ్ఏఐ, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వాహనాన్ని పక్కకు తరలించి, ట్రాఫిక్ ను నియంత్రించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక వాహనదారులు వారికి సహాయం అందించడంతో స్థానిక ఎస్సై మామిడి రవికుమార్ వారిని అభినందించారు.

# కన్నుల పండుగ శ్రీ సాయినాధుని వార్షికోత్సవాలు

### స్వామివారి పల్లకి సేవ.. ఊరేగింపు.. అన్నదాన కార్యక్రమం..

**డిండి, నవంబర్ 8, ప్రభాతవార్త,** డిండి పట్టణములో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో త్రయోదశ వార్షికోత్స వాలను ఆలయ కమిటీ వారు కన్నుల పండుగగా నిర్వహించారు. పిలిస్తే పలికే దైవంగా భావించే శ్రీ సాయినాధుని వార్షికోత్స వాలను గత రెండు రోజులుగా వివిధ కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ షిరిడి సాయి సేవా సమితి ట్రస్ట్ మరియు గోశాల కమిటీ అధ్యక్షులు పానుగంటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఆలంపల్లి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కాయితి పర్వతరెడ్డి ల ఆధ్వర్యం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిం చారు. శనివారం రోజున తెల్లవారు జామున స్వామివారి నగర సంకీర్తన, కాకడ హారతి, మహాభిషేకం 108 కలశములతో, సంస్థాన్ హారతి, లక్ష్మిగణపతి హోమము, సకల దేవత ప్రీతి హోమము, అష్టలక్ష్మి హోమము నిర్వహించారు. శిరిడిసాయి కోలాట బృందం పిరట్వాన్పల్లి వారిచే కోలాట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం సాయినాధుని ప్రసాద వితరణ, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ, మేళతాళములతో, మంగళ హారతి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఆలయ పూజారి శ్రావణ్ కుమార్, వారి బృందంచే ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి ట్రస్ట్ మరియు గోశాల కమిటీ అధ్యక్షులు పానుగంటి లక్ష్మీనరసింహ, ఉపాధ్య క్షులు ఆలంపల్లి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కాయితి పర్వత రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు యెలకుర్తి వేణుగోపాల్, యెలకుర్తి రమేష్, గడ్డమీది లక్ష్మయ్య, కాసం రామస్వామి, బయ్య మల్లయ్య, బికు మాండ్ల వెంకటేశ్వర్లు, మాదాసు రాములు, పోసుగోటి గోవర్ధన్ రావు,గాదె మనోహర్, జూలూరి వెంకటేశ్వర్లు, యెలకుర్తి జగన్, యెలకుర్తి మల్లేష్, కొత్త విజయ కుమార్, శ్రీ బాదమోని శ్రీనివాస్ గౌడ్, శ్రీ గాదె రాజు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



# విద్యుత్ షాక్ తో పాడిగేదె మృతి

**భువనగిరి రూరల్ నవంబర్ 8 ప్రభాతవార్త:**



భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన రసాల వీరయ్య పడి గేదె విద్యుత్ షాక్ తో మరణించింది. వ్యవసాయ క్షేత్రం వద్ద గడ్డి మేస్తుండగా ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. గేదె విలువ సుమారు లక్ష 20 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# పత్తి కొనుగోలులో నిబంధనలు ఎత్తివేయాలి

### రైతు సంఘం జిల్లా నాయకులు చిట్యాల రాజిరెడ్డి



**కట్టంగూర్, నవంబర్ 8, ప్రభాతవార్త,** ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో నిబంధనలను ఎత్తివేసి అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు చిట్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కట్టంగూర్ లో విలేకరులతో మాట్లాడారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనలతో రైతులు తమ పత్తిని అమ్ముకోలేకపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ పై రైతులకు ఎలాంటి అవగాహన కల్పించలేదని దాంతో రైతులు కేంద్రాల వద్దకు పత్తి తీసుకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ఎకరాకు ఏడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన తొలగించి గతంలో మాదిరిగా కొనుగోలు చేయాలని కోరారు. తేమశాతంతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని అకాల వర్షాలతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తడిసి నల్లగా అయిన పత్తిని కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు అదరూ ఏకమై జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు చిట్యాల రాజిరెడ్డి తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల చేయూత

### పాఠశాల ప్రధాన ముఖద్వారం, ఆర్చ్ బోర్డ్ నిర్మాణం ఏర్పాటు



**చిట్యాల రూరల్, నవంబర్ 08 ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనిచ్చారు. పాఠశాలలో 1985-86 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు ప్రధాన ముఖద్వారం, ఆర్చ్ బోర్డ్ను నిర్మించి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమ విద్యా మూలాలను గుర్తుంచుకుని సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అనంతరం పూర్వ విద్యార్థులను శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ప్రవాస భారతీయుడు కొయగూర శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రికల్ ఏఈ ఎద్దుల ప్రభాకర్ రెడ్డి, డీఎస్పీ సప్పిడి మోహన్ రెడ్డి, పొట్లపల్లి వెంకన్న, సప్పిడి సినారెడ్డి, ఏర్పుల యాదయ్య, వరికుప్పల మల్లేష్, గంగాపురం భాస్కర్, పొట్ట శ్రీనివాస్, కోటా రాంబాబు, గుర్రం వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు పి. శ్రీధర్, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తాటి చంద్రమోళి, మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, నీలకంఠం నరేష్, చేకూరి గణేష్, ఆవుల జానయ్య, ఏర్పుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస వన భోజనాలను విజయవంతం చేయాలి



కోదాడ, నవంబర్ 8, ప్రభాతవార్త :

కార్తీక మాస వనభోజనాలు ఆధ్యాత్మికతకు, ఐక్యతకు స్నేహభావాలకు ప్రతీకలని కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఈనెల 16 ఆదివారం కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస వనభోజనాల కార్యక్రమ కరపత్రాలను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సహోదరులంతా కార్తీక మాస ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎటువంటి తారతమ్యం లేకుండా నిర్వహించే ఈ వేడుకల్లో కమ్మ సహోదరులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దోరకుంట లోని ఎర్నేని బాబు మామిడి తోటలో కార్తీక మాస వనభోజనాల సందర్భంగా ఉసిరి చెట్టు పూజలు, వనభోజనాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు, ఎస్ హనుమంతరావు, కర్రీ సుబ్బారావు, మందలపు శేషు, ఉప్పగళ్ల శ్రీను, భాగం కోటయ్య, ముత్తవరపు రామారావు, వేమూరీ విద్యాసాగర్, రావెళ్ళ కృష్ణారావు, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, వేమూరి విద్యాసాగర్, చిట్టిబాబు, రాంబాబు, ప్రసాద్, రామ్మోహన్ రావు, తుమ్మలపల్లి భాస్కర్, లింగా జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లి లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. సీ ఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలకు వివరించారు. రేవంత్ రెడ్డి అపర భగీరథుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సీతారాములు తో పాటు ఉప అధ్యక్షులు తంగిళ్ళపల్లి తిరుపయ్య, మాజీ సర్పంచ్ లు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్, కొర్ర ద్వాలి, మాజీ ఎంపీటీసీ డి. సుందరం, సీనియర్ పార్టీ నాయకులు కొర్ర రాములు, అజ్మీర పాపియా, ముక్తి సాంబశివరావు, కేశగాని శ్రీనివాస్ గౌడ్, కాలంగి చలమ య్య, జె. శ్రీహరి, గుగులోత్ రాందాస్, యువజన కాంగ్రెస్ నాయకుకు అజ్మీర శివ, భూక్య సుమన్, చిప్పలపల్లి ప్రవీణ్, శీలపాక మహేష్, బుట్టి గోపి, పూర్ణ, హుస్సేన్, రాము, ఎన్నమాల సుశీల, బండి నరసిం హారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవా

ఖమ్మం అర్బన్ మండలంలోని కైకొండాగూడెం గ్రామానికి చెందిన తూము గోపి (24) విద్యుత్ షాక్ తో శనివారం మృతి చెందాడు. మండలంలోని బారుగూడెం గ్రామంలో విద్యుత్ పని చేసేందుకు కాంట్రాక్టర్ తురక వేణు కూలీకి మాట్లాడుకుని వేణును తీసుకెళ్లారు. బారుగూడెం గ్రామంలో విద్యుత్ ఎల్ సీ తీసుకొని వేణు విద్యుత్ స్తంభం ఎక్కి పనిచేస్తుండగా విద్యుత్ అధికారుల నిరక్ష ్యంల్ల వల్ల కరెంటు షాక్ కు స్తంభంపై నుంచి గోపి కిందప డ్డాడు. తీవ్ర గాయాల పాలైన గోపిని ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లగా వైద్యు లు పరీక్షి ంచి వేణు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య యమున ఫిర్యాదు మేరకు నిరక్ష ్యంల్లగా పనులు చేయించుకొని తన భర్త మరణానికి కారణమైన కాంట్రాక్టర్ తురక వేణు, లైన్మెన్ గంగవరపు శ్రీనివాస రావు, ఏఈ సిద్ధం వెన్నెలపై మృతిని భార్య పిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కుర్నవల్లి గ్రామ రైతుకు ఉత్తమ రైతు పురస్కారం

తల్లాడ, నవంబర్ 08, ప్రభాతవార్త

భారతీయ వరి పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ వారు ప్రతిష్టాత్మకంగా రైతు దినోత్సవంను నిర్వహించారని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. సుచరితా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంకు చెందిన రైతు అయిలూరి. కోటి రెడ్డికి నేరుగా వరివిత్తే విధానంలో సాగు చేసినందుకు, నూతన వరి వంగడాలను, ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ మంచి దిగుబడులను సాధిస్తూ తోటి రైతులకి ఆదర్శంగా నిలుస్తున్నందుకు గాను ఉత్తమ రైతు పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.


## 13న అయ్యప్ప స్వామి మహా పడిపూజ, అగ్నిగుండ ప్రవేశం



మునగాల ,నవంబర్ 8, ప్రభాతవార్త :

ఈ నెల 13 న మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామం లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి మహా పడిపూజ, అగ్నిగుండ ప్రవేశం జరగనున్నట్లు అన్నం శ్రీను గురుస్వామి, కుందురు పుల్లారెడ్డి గురుస్వాములు తెలిపారు. శనివారం మహాపడిపూజ కరపత్రం ను అయ్యప్ప స్వామి మాలదారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11న గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, 13న ఉదయం పీఠం వద్ద స్వామి అష్టోత్తర సహస్ర నామర్చన, మద్యాహ్నం అగ్నిగుండ భూమిపూజ, అగ్నిగుండ అంకురార్పన, రాత్రి 9 గంటలకు దీక్ష తీసుకున్న స్వాములతో అయ్యప్పస్వామి అగ్నిగుండ ప్రవేశం, పడిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమాల ను మడత రవి గురుస్వామి, పురోహితులు వారణాసి బుచ్చిరామయ్య, దేవాలయ అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, రామలయ దేవాలయ అర్చకులు , వెంకటేశ్వరస్వామి, గాయకుడు చెవుల భరత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాని కి మాలలు ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలదారులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి ,చెవుల భరత్, అన్నం వీరయ్య, బాణోతు సురేష్నాయక్, బోనాల శ్రీధర్, మధు, బాలాజీ, అక్కినపల్లి సత్యం, గజని, దోమల నరేష్, మండవ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నడిగూడెం, నవంబర్ 8, ప్రభాతవార్త

:కోదాడ పట్టణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాల బాలికలకు ఓపెన్ కేటగిరీలో రైఫిల్ షూటింగ్ పోటీలను శనివారం నిర్వహించారు. నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్కె ఆఫ్రిద్ ప్రతిభను చాటుకుని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆఫ్రిద్ ను ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఫిజికల్ డైరెక్టర్ నవీన్, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.

## ఎట్టకేలకు రోడ్డు నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు



నడిగూడెం, నవంబర్ 8, ప్రభాతవార్త :

మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్డు నుండి సిరిపురం గ్రామం వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. గత ఐదారు సంవత్సరాలుగా గుంతలు పడి కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పాదాచారుల సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో బీటీ రోడ్డు నిర్మాణం కావాల్సి ఉండగా మధ్యలోనే నిలిపివేశారు. దీంతో దశాబ్ద కాలంగా ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఎట్టకేలకు రోడ్డు నిర్మాణంతో వారి కళ ఫలించింది. రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.30 కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో శనివారం అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఇక నడిగూడెం నుంచి వల్లపురం వరకు ప్రయాణించేందుకు సౌకర్యంగా ఉంది. రోడ్డు నిర్మాణంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## జోనల్ క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ నడిగూడెం



నడిగూడెం, నవంబర్ 8, ప్రభాతవార్త

:స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ శనివారం ముగిసింది. ఓవరాల్ ఛాంపియన్షిప్ నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారు. కబడ్డీ అండర్ 14 విభాగంలో ప్రథమ బహుమతి నడిగూడెం, అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి నడిగూడెం, అండర్ 19 విభాగంలో ప్రథమ బహుమతి నకిరేకల్ విద్యార్థులు గెలుచుకున్నారు. వాలీబాల్ లో అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి నకిరేకల్, ద్వితీయ కట్టంగూర్, అండర్ 19 విభాగంలో ప్రథమ బహుమతి నడిగూడెం, ద్వితీయ నకిరేకల్ గెలుచుకున్నాయి. కోకో ఆటలో అండర్ 14 విభాగంలో డిండి ప్రథమ బహుమతి నడిగూడెం ద్వితీయ బహుమతి గెలుచుకున్నాయి. అండర్ 17 విభాగంలో ప్రథమ డిండి, ద్వితీయ నడిగూడెం విద్యార్థులు గెలుచుకున్నారు. అండర్ 19 విభాగంలో ప్రథమ డిండి ద్వితీయ దేవరకొండ విద్యార్థులు గెలుచుకున్నారు. టెన్నికాయిట్లో ప్రథమ నడిగూడెం, ద్వితీయ జీవి గూడెం, తృతీయ ఇమాంపేట విద్యార్థులు గెలుచుకున్నారు. చెస్ క్యారమ్స్ అండర్ 14, 17 విభాగాల్లో ప్రథమ బహుమతి నడిగూడెం విద్యార్థులు గెలుచుకున్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో గెలుపొంది బహుమతులను సాధించారు. విజేతలను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ అధికారి హెచ్. అరుణ కుమారి విజేతలను అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షి ంచారు.

## రామాపురంలో ఉచిత వస్త్ర దానం

చిలుకూరు, నవంబర్ 8, ప్రభాతవా



చ్తిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో శనివారం శ్రీ కోదండరామ సేవా సమితి ఆధ్వ ర్యంలో వృద్ధులకు, మహిళలకు, వికలాం గులకు ఉచిత వస్త్ర దాన కార్యక్రమం నిర్వహించారు, కార్తీక మాసంలో గత 15 సంవత్స రాలుగా సేవా సమితి అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 40 మంది మహిళలకు, 8 మంది వృద్ధులకు వస్తదానం చేశారు. ఈ సందర్భంగా రామాపురం గ్రామ వివిధ నాయకులు వేమూరి సత్యనారాయణ ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీసాల గంగా లింగయ్య, మాజీ వార్డు సభ్యులు షేక్ హస్నా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణపురం ఏఐవైఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక

చిలుకూరు, నవంబర్ 8, ప్రభాతవా




మండలంలోని నారాయణపురం గ్రామంలో ఏఐవైఎఫ్ గ్రామ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురం గ్రామ నూతన కమిటీని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ సమక్షంలో జరిగింది. అధ్యక్షులుగా కీసర గాంధీ, ప్రధాన కార్యదర్శిగా మీసాల సాయి, ఉపాధ్యక్షులు పగిడిమర్రి అఖిల్, బుల్లెపంగు క్రాంతి, మండ వ ఫణిందర్, కోశాధికారి కాటూరి నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి కడారు మధు, సిపిఐ నాయకులు కీసర కొండల్ కందుకూరి శ్రీను, కందుకూరి వెంకటయ్య, యేసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు

హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 8 /నందికొండ:

స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఈనెల 6న పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన అండర్ 17 విభాగ జిల్లాస్థాయి క్రీడా పోటీలు శనివారం తో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సమన్వయ అధికారి స్వప్న, ఎంఈఓ తరి రాము ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన జట్లు, క్రీడాకారుల వివరాలు. కబడ్డీలో అనంతరం జట్టు ప్రథమ, నేరేడుచర్ల జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. కోకోలో కొల్లి ముంతలపాడు జట్టు ప్రథమ నాగార్జున సాగర్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. వాలీబాల్ లో అనంతారం జట్టు ప్రథమ, పోచంపల్లి జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి. టెన్నికాయిట్ లో అనంతారం జట్టు ప్రథమ మునుగోడు జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. చెస్ లో అనంతారం జట్టు ప్రథమ, నాగార్జునసాగర్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి. . ఇక అథ్లెటిక్స్ విభాగంలో 100



మీటర్ల పరుగు పందెంలో నాగార్జునసాగర్ కు చెందిన ఎం గణేష్ ప్రథమ, నేరేడుచర్లకు చెందిన ఎస్ హేమంత్ ద్వితీయ, అనంతారంకు చెందిన ఆనంద్ తృతీయ బహుమతి సాధించారు. 200 మీటర్ల పరుగు పందెంలో నాగార్జున సాగర్ కు చెందిన ఎం గణేష్ ప్రథమ అనంతరం కు చెందిన కే ఆనంద్ ద్వితీయ పోచంపల్లి కి చెందిన డి పవన్ తృతీయ బహుమతి సాధించారు. 400 మీటర్ల పరుగు పందెంలో అనంతారం కు చెందిన కే ఆనంద్ ప్రథమ జే విశేష్ ద్వితీయ పోచంపల్లికి చెందిన పవన్ తృతీయ బహుమతులు సాధించారు.

800 మీటర్ల పరుగు పందెంలో అనంతరం కు చెందిన బన్నీ ప్రథమ విశేష్ ద్వితీయ నాగార్జునసాగర్ కు చెందిన రంజిత్ తృతీయ బహుమతులు సాధించారు. 1500 మీటర్లలో అనంతరం కు చెందిన జె.విశేష్ ప్రథమ



నాగారంకు చెందిన పి అనిల్ ద్వితీయ పోచంపల్లికి చెందిన దత్త సాయి తృతీయ బహుమతులు సాధించారు. లాంగ్ జంప్ మూసికి చెందిన బాణవత్ చంద్ర ప్రథమ అనంతారం కు చెందిన జై విశేష్ ద్వితీయ పోచంపల్లికి చెందిన చంటి తృతీయ బహుమతులు సాధించారు. హై జంప్ కొల్లి ముంతల పాడుకు చెందిన అరవింద్ ప్రథమ మునుగోడు కు చెందిన ఎం శివ ద్వితీయ ఆత్మకూరుకు చెందిన శివ చరణ్ తృతీయ బహుమతులు సాధించారు. షాట్ పుట్ అనంతారంకు చెందిన ఎస్ అరవింద్ ప్రథమ ఆత్మకూరుకు చెందిన జస్వంత్ ద్వితీయ నేరేడుచర్లకు శ్రీను తృతీయ బహుమతి సాధించారు డిస్కస్ త్రో లో అనంతరం కు చెందిన ఎస్ అరవింద్ ప్రథమ మునుగోడుకు చెందిన వినయ్ వర్ధన్ ద్వితీయ చిలుకూరుకు చెందిన అభిరామ్ తృతీయ బహుమతులు సాధించారు. దీనిలోఅనంతరం కు చెందిన జే విశేష్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్ గా నిలిచాడు




## జిల్లా స్థాయి కరాటే పోటీలలో స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త



నవంబర్ 8స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ నలగొండ సంస్థ నిర్వహించిన నల్లగొండ జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ కం సెలక్షన్స్ లో నాగార్జునసాగర్ స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ ఏ శివకుమార్ తెలిపారు. ఈనెల 7వ తారీకున నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి కరాటే టోర్నమెంట్ కం సెలక్షన్స్ లో అండర్ 17 80 కిలోల విభాగంలో సయ్యద్ అబ్దుల్ ముసాఫిర్ బంగారు పతకం, అండర్ 1768 కిలోల విభాగంలో ఎస్ వి ఎన్ ఎం కృష్ణ సాయి బంగారు పతకం, అండర్ 14 35 కిలోల విభాగంలో బణావత్ వెంకటేష్ సిల్వర్ పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ లు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విశాలమైన తరగతి గదులలో ఉత్తమ విద్యతోపాటు ఆత్మ రక్షణకు కరాటే, విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంచడానికి డ్రాయింగ్ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయులతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఏ శివకుమార్, కరస్పాండెంట్ కె నకులరావు, కరాటే మాస్టర్ వెంకట్, స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# బుద్ధవనం సందర్శించిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు

హాలియా (నాగార్జునసాగర్,) ప్రభాతవా నవంబర్, 8:

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని శనివారం నాడు థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు సందర్శించారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లోని సిద్ధార్థ బుద్ధ విహార నుండి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచన మేరకు నాగార్జునసాగర్ లోని బుద్ధవనం సందర్శించారు. గగన్ మాలిక్ ఫౌండేషన్ మరియు గుల్బర్గా బౌద్ధ విహార సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దమ్మయాత్ర కోసం ఈ బృందం బుద్ధవనం సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దమ్మ చారి శాసన,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, బుద్ధవనంఆర్ట్స్ మరియు ప్రమోషన్ మేనేజర్ శ్యాంసుందర్రావులు బుద్ధవనం



విశేషాలను వివరించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి బుద్ధ వందనం సమర్పించారు. అనంతరం బుద్ధ చరితవనం,జాతకవనం,ధ్యానవనం, స్థూప వనం,మహాస్తుపాలను సందర్శించి బుద్ధ వనంలోని శిల్పాల ఏర్పాట్లపై ప్రశంసించారు. ప్రశాంత వాతావరణంలో అలనాటి బౌద్ధ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించి వారికి ప్రేరణ కలిగించడం ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. నాగార్జునసాగర్ లోని ప్రశాంత వాతావరణంలో బుద్ధవనాన్ని ఏర్పాటు చేయడం ప్రపంచ బౌద్ధ బిక్షవులకు ఒక ఆరాధన కేంద్రంగా విలసిల్లుతున్నదని అన్నారు. బుద్దావనం అంతర్ భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధం,సంఘం, బుద్ధం శరణం అనే బుద్ధుని ప్రాథమిక దమ్మ ప్రబోధాన్ని తెలియజేశారు. బుద్ధ ధర్మం గురించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గా నుండి వచ్చిన థాయిలాండ్, కంభోడియా, యు ఎస్ ఏ, భారతదేశానికి చెందిన బౌద్ధ బిక్షులు, ఉపాసకులు పాల్గొన్నారు. వీరిలో థాయిలాండ్ ఉపాసిక లిథ, బుద్ధ విహార గుల్బర్గా నుండి రతన జ్యోతో, నాగార్జునసాగర్ డ్యాం భద్రత అధికారులు శ్రీనివాసరావు, రఘు పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

ఏన్కూరు,నవంబర్ 08, ప్రభాత వార్త :



మండల కేంద్రమైన ఏనుకూరులో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల నా గేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలను ప్రధాన సెంటర్లో ఎంతో ఘనంగా నిర్వ హించారు.ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా పలువురు కాం గ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..నిండునూరేళ్లు..సుఖసంతో షాలతో ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అ న్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు.సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తూ..ఆరు గ్యారంటీల అమలు కో సం సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నా రు.పదేళ్లుగా దోపిడీకి గురైన తెలంగాణను గాడిలో పెట్టేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు నిండు మనసుతో మద్దతు పలుకుతున్నారని అ న్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణ గా నిలుస్తుంది అని అన్నారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్,భూక్యా లాలూ నాయక్,షేక్ గాలిబ్, స్వర్ణ ప్ర హ్లాద రావు,పటాన్ మజీద్ ఖాన్,గుగ్గలోతు శోభన్ నాయక్,పూర్ణ కంటి మైసవ రా వు,చందమామ నరసింహారావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,మేడా ధర్మారావు,గిద్దిగిరి సత్యనారాయణ,కట్టసత్యనా రాయణ,అజ్మీర సురేష్,సామేలు,సాయి రోహిత్,ఆ ది.నరసింహా రావు,ఈవూరి సైదులు,మల్లెపూలు సీతారాములు,తదితరులు పా ల్గొన్నారు.

# రైతులు కళ్ల ముందే తూకంలో భారీ మోసం.

ఏన్కూరు,నవంబర్ 08, ప్రభాస్ వార్త :

అన్నం పెట్టే రైతులను..వ్యాపారులు అన్ని విధాలుగా మోసం చేస్తూనే ఉన్నారు.ఇం దుకు సంబంధించిన ఎన్నో ఘటనలు బయటపడుతూనే ఉన్నాయి వారు ఇప్పుడు నేరుగా కళ్ల ముందే మోసానికి తెగించారు.చూస్తూ ఉండగానే అందినంత లాగేస్తు న్నారు.రైతు పత్తి గింజలు నాటడం మొదలు..పత్తి తీత వరకు భారీగా ఖర్చు చేయా ల్సి వస్తుంది. పై మందు..అడుగు మందు అంటూ..ఎన్నో ఎరువులు..పురుగు మం దులు పంటకు అందించాల్సి వస్తుంది.ఆ తర్వాత పంటను మార్కెట్ కు తరలించ డం మరో ఖర్చుగా మారింది. ఖర్చులు భరించలేక చాలా మం ది పత్తి రైతులు బయ ట వ్యాపారులకు.. దళారులకు గ్రామాలలోనే విక్రయిస్తున్నారు.పత్తి రైతు ఆరుకాలం కష్టపడి పండించిన పత్తి పంట గిట్టుబాటు ధర కోసం ఎదురుచూస్తూ..వచ్చిన పత్తిని తమ ఖర్చులు నిమిత్తం అమ్మకాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో మూలిక న క్కపై తాటికాయ పడ్డ చందంగా మండలంలోని గ్రామాల లో ఎలక్ట్రానిక్ కాంటాలు తీసుకొని వాహనాల ద్వారా రైతుల దగ్గరికి వెళ్లి పత్తి కొనుగోలు చేసే వ్యాపారులు వారి వద్ద ఉన్న కాంటాకు చిప్ ఏర్పాటు చేసి.. తక్కువ కిలోలు చూపించే విధంగా ప రికరాన్ని ఏర్పాటు చేసి రైతులను నిండా ముచ్చుతున్నారు.పత్తి కొనుగోలుదారులు నలుగురు కలిసి రైతుల వద్దకు వెళ్లి కాంటాలు వేసే సమయంలో..ముగ్గురు కలిసి రై తుతో మాట్లాడుతుండగా..మరో వ్యక్తి కాంటా దగ్గర నిలబడి తన జేబులో ఉన్న రి మోట్ బటన్ నొక్కడంతో సుమారు ఏడు నుంచి..పది కిలో వరకు కాంటా తక్కువ చూపించడంతో రైతులనీ నిలువునా దోపిడీ చేస్తున్నారు.వివిధ మండలాలలో ఇదే విధంగా జరగడంతో రైతులు అప్రమత్తమయ్యేందుకు సిద్ధపడ్డారు.దీనిలో భాగము గా..ఏనుకూరు మండలంలో కూడా ఇదే తంతు జరగడంతో వ్యాపారులు రైతులను నట్టేట ముంచుతున్నారని తెలుసుకున్న ఈ నేపథ్యంలో ఏన్కూరు ఎస్ఐ సంధ్య మండల పరిధిలోని నూకలంపాడు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తప్పుడు కాంటాలు ఉపయోగించి మొబైల్ వాహనాల ద్వారా వివిధ గ్రామాలకు వెళ్లి పత్తి కొ నుగోలు చేస్తున్నారని సమాచారం మేరకు ఎస్ఐ సంధ్య తనిఖీలు నిర్వహించగా.. కొందరు వ్యక్తులు తప్పుడు వెయిటింగ్ మిషన్లు ఉపయోగించి వివిధ ప్రాంతాలలోని రైతులను మోసం చేస్తున్నట్లుగా తేలడంతో నూకలంపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్నకాంటాలు స్వాధీనం పరుచుకున్నా రు.ఇప్పటివరకు ఏన్కూరు మండలంలో జరుగుతున్న తంతుకు ఎస్ఐ సంధ్య కళ్లెం వేయడంతోపాటు..మొబైల్ పత్తి వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా చే స్తున్నారు.ఇప్పటికే ఈ విధంగా వ్యవహరిస్తున్న ఇద్దరు వ్యాపారులపై రెండు చీటిం గ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడు తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని సంధ్య హెచ్చరించారు.రైతులు కూడా ఈ విషయంపై అప్రమత్తంగా ఉండి..ఏదైనా అనుమానం కలిగించినప్పుడు వెంటనే పో లీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



మోటకొండూర్, నవంబర్ 08, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్య క్షులు జూకంటి మధు, పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బుగ్గ కొముర య్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, వంగాల మల్లేష్ గౌడ్, కాంబోజు నాగరాజు,కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు,వంగపల్లి శ్రీనివాస్, బోలగాని జహంగీర్,లోడె మల్లేష్, భూమండ్ల ఇస్తారి,వడ్డెబోయిన జంగీర్, ఆలేటి ఉమేష్, కొల్లూరి హరిబాబు, పంతంగి ఉదయ్,జంగవెల్లి రాజశే ఖర్ ,గవ్వల సిద్ధులు,కొల్లూరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు



తుర్కపల్లి, నవంబర్ 8 ప్రభాతవా

త్తుర్కపల్లి మండలంలోని రెండు గిరిజన తండాలకు రేషన్ షాప్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయడంపై తండావాసులు జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు శనివారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములకలపల్లి గ్రామంలోని రేషన్ షాపు నుండి ప్రతినెల రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందిని గుర్తించి జేతురామ్ తండాకు, గొల్లగూడెం గ్రామంలోని రేషన్ షాపు నుండి రామోజీ నాయక్ తండావాసుల కోసం తండాలో నూతన రేషన్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు.గత 30 సంవత్సరాల చిరకాల కల సహకారమయిందని, అందుకు కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తండావాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కొండమల్లేపల్లి, 8 నవంబర్, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరు వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనా బాలునాయక్ ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూది పాల వేణుధర్ రెడ్డి, పిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి నాయిని మాధవరెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వారి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రేషన్ కార్డులు ,పింఛన్లు,, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, గృహజ్యోతి, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వారి స్వశక్తితో జీవించడానికి యజమానులుగా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునే అవకాశం, మహిళా సంఘాలకు రుణాలు మంజూరు తదితర పథకాలను అందజేశారని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఎంతో కాలం ఎనలేని సేవలు అందించి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా, నిరంతర శ్రమకు ఆ దేవుడు మనోధైర్యం , ఆయురారోగ్యాలు కలిగించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు బాణా సంచా కాల్చి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు. వివిధ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వెంకటేష్ గౌడ్ మృతి...



గుట్టుప్పల్ (మర్రిగూడ) , 8 నవంబర్, ప్రభాతవార్త:

మర్రిగూడ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మాధగోని





వెంకటేష్ గౌడ్ (38) ప్రమాదవశాత్తు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మాల్ పట్టణ పరిసర ప్రాంత శివారులో నాగార్జునసాగర్ హైవేపై శనివారం విద్యుత్ షాక్కు గురై వెంకటేష్ గౌడ్ మృతి చెందారు. మృతుడు నూతన భవన నిర్మాణం కార్యక్రమంలో భాగంగా అక్కడ కరెంటు తీగలు ఉండనందు ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ట్రాన్స్ కో అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వైర్లను సర్దుబాటు చేయడంలో అధికారుల నిరక్ష్యమే వెంకటేష్ గౌడ్ మృతికి కారణమని అక్కడి ప్రజలు ఆందోళన చేపట్టారు. అనంతరం యాచారం ఎస్ఐ మధు, ట్రాన్స్ కో అధికారులు, మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు, మృతుడి సమీప బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. విషయం తెలవడంతో మునుగుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే ట్రాన్స్కో, పోలీసులతో ఫోన్లో మాట్లాడి ,తక్షణం మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆదేశించారు.ఇందులో భాగంగా తమ డిపార్టుమెంటు నుండి ఐదు నుండి ఆరు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇప్పించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని ట్రాన్స్కో అధికారులు వెల్లడించినట్లు యాచారం ఎస్ఐ మధు మర్రిగూడ ప్రభాతవార్తతో తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు, తల్లి ఉన్నారు. యాచారం ఎస్ఐ మధు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. కాగా ముందుగా మృతుడికి న్యాయం చేయాలని సమీప బంధువులు, స్థానికులు , రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మాజీ జెడ్పిటిసి పాల కుర్ల లక్ష్మమ్మ రాములు గౌడ్,మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముధం నరసింహ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, ముద్దం యాదయ్య గౌడ్, గ్రామస్తులు నిరక్ష్యం వహించిన ట్రాన్స్కో అధికారుల నుండి మృతుడి కుటుంబానికి ప్రభుత్వ నుండి ఆర్థిక సాయం అందజేయాలని ఆందోళన చేపట్టడం కోస ఎరుప్ప.

## ఘనంగా గాయత్రీ యజ్ఞం .

కొండమల్లేపల్లి, 8 నవంబర్, ప్రభాతవార్త:

గాయత్రీ పరివార కొండమల్లేపల్లి వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 108 కుండీల గాయత్రి యజ్ఞం ఘనంగా జరిగింది. సుమారు 2000మంది ఒకేసారి గాయత్రీ మంత్రాన్ని పఠించడంతో కొండమల్లేపల్లి పట్టణం గాయత్రి మంత్ర నామస్మరణతో మారుమోగింది. గాయత్రి పరివార్ వారు గత రెండు రోజులుగా చేపట్టిన కలశ యాత్ర, సహస్ర దీప యజ్ఞం, 108 కుండీల గాయత్రి మహా యజ్ఞం కార్య క్రమం శనివారం పూర్తయింది. ఈ సందర్భంగా గాయత్రి తీర్థ శాంతి కుంజ్ హరిద్వార్ నుండి వచ్చిన గాయత్రి పుత్రులు దైవ సందేశాన్ని ఇచ్చారు. మానవ మనుగడకు అవరోధాలు సృష్టించే చెడు వ్యసనాలను వదిలేసి ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని వారు సూచించారు ఈ కలశ యాత్రలో కేరళ డోలు వాయిద్యం, కోలాటం చూపరులను ఆకట్టుకున్నాయి.

పట్టణ ప్రజలు మంత్రముగ్ధులయ్యారు. శనివారం నిర్వహించిన 108 కుండా కుండీల గాయత్రి యజ్ఞంలో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో యజ్ఞ కార్యక్రమంలో నిమగ్నులయ్యారు. యజ్ఞం అనంతరం సుమారు 3000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజలో పాల్గొన్న భక్తులకు, కార్యక్రమం దిగ్విజయం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా గాయత్రీ పరివార్ నిర్వహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ, రాందాస్, విక్రమ్, శ్రీశైలం, రాఘవ, వింజమూరు చంద్రమోళి, ఏరుకొండ రాము, వింజమూరు సత్యనారాయణ, గాజుల రాఘవులు, గాజుల అజిత, కుశాల్, యాద వరలక్ష్మి ధనుంజయ, నేలపట్ల వాసుదేవ్, మారం వెంకన్న, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, శంకర్, మహేష్, సుబ్బారావు ,తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



చండూరు,8 నవంబర్, ప్రభాత వార్త.

చండూరు మున్సిపల్ కేంద్రంలో గల డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల స్థాపించి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు . ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, యాజమాన్యాన్ని, వారికి విద్య బోధించిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ పూర్వ విద్యార్థులకు స్వాగతమ్ పలికారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ విల్సన్ మాట్లాడుతూ తాను కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థి కావడం తన పూర్వ జన్మ సుకృతం అని, అదేవిధంగా నేడు ఈ కళాశాల పూర్వ విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో, సామాజిక వ్యవస్థలో, వాణిజ్య, రాజ కీయ,వ్యవసాయ, ప్రయివేట్ రంగాలలో అద్భుతమైన సేవలు అందిస్తూ, గొప్ప వ్యక్తులుగా, ఉత్తమ పౌరులుగా తమ సేవలను అందిస్తూ ఉండటం గొప్ప విషయం అని కొనియాడారు. అదేవిధంగా కళాశా పూర్వ విద్యార్థి ప్రస్తుత సూర్యాపేట జిల్లా యస్పీ, కొత్తపల్లి నర్సింహా మాట్లాడుతూ నేను ఈ కళాశాలలో విద్యను అభ్యసించడం వలన నేను , పోలీస్ విభాగములో ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్నానని దీ నికి కారణం ఈ కళాశాల అధ్యాపకులేనని వారి ఋణం ఎప్పటికి తీర్చుకోలేనిది అని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, గచ్చిబౌళి సి.ఐ క్రాంతి , ఎస్సై రావిరాళ శ్రీను, దోటి వెంకన్న, కోడి వెంకన్న, నల్లగంటి మల్లేష్, చిలివేరు రాజు , శాంతం రెడ్డి, నగేష్, తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వి ద్యార్థులు సాంకృతిక కార్యకలాపాలు ప్రదర్శించారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

కొండమల్లేపల్లి, 8, నవంబర్, ప్రభాతవార్త

కొండమల్లే పెల్లి మండల కేంద్రంలో శ్రీ చంద్రమోళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మండల కేంద్రానికి చెందిన జూలూరు రాజు సావిత్రి దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు జూలూరు రాజు సావిత్రి దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి చిట్టి ప్రభాకర్ రెడ్డి, భూతరాజు సత్తయ్య, గుంపడవల్లి జనార్ధన్, గోడ అశోక్ యాదవ్, బత్తుల జంగయ్య ,భక్తుల విజయ్, బోడ నగేష్ ,కుంభం రవి, రెడ్డి మల్ల శ్రీను ఇమ్మడి రమేష్ ,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన పల్లె రవికుమార్ గౌడ్



చండూరు 8 నవంబర్, ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ కేంద్రంలో గల రాజశ్రీ బ్యాంకెట్ హాల్లో వడ్డేపల్లి యాదయ్య కుమారుడి పుట్టినరోజు వేడుకలకు శనివారం కల్లుగీత కార్మిక సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, పన్నాల లింగయ్య యాదవ్, మల్లేష్, పందుల రామకృష్ణులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా సీఎం జన్మదిన వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లావ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రం తోపాటు బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్, చిల్పూర్, లింగాల ఘనపూర్ ఇతర సీ ఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బోట్ల నర్సింగరావు, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు వంగల కళ్యాణి,గాదెపాక రాంచందర్ , పి ఎ సి ఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు,వివిధ వార్డుల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నర్మెట మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండు పంపిణీ చేశారు. బచ్చన్నపేట మండలంలో పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. తరిగొప్పుల మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు వదలబోయిన యాదగిరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పందుగ కనకయ్య ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రఘునాథపల్లి మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మారుజోడు

*రఘునాథపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.60 వేల విలువైన చెక్కును మండలంలోని అశ్వ రావుపల్లి( వీరారెడ్డి తండా) గ్రామానికి చెందిన



గుగులోతు మమతకు చెక్కును శనివారం జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, పేర్నే రవి కురుమ, తురుగొండ స్వామి,గొరిగె రవి, లోనే శ్రవణ్, కడారి రవి, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ జన్మదిన వేడుకలు

*నర్మెట, నవంబర్ 8 ప్రభాతవార్త:*

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎస్. ఆర్ల అంజయ్య, ధరావత్ లక్ష్మి , జిల్లా, మండల నాయకులు బాల్ సింగ్, పరశురాములు, గొట్టె రాజశేఖర్, వంగ భూపాల్ రెడ్డి, మంకెన మోహన్ రెడ్డి, శ్రీనివాస్, గోపగోని శ్రీధర్, బొల్లం నున్నావత్ రాజ్ కుమార్, రాజు, ముక్కెర రాజేష్, ఆంగోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

*బచ్చన్నపేట, నవంబర్ 8 ప్రభాతవార్త :*

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్మాజీ భాగ్యలక్ష్మి , నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, జిల్లా సందీప్, గిద్దల రమేష్, రామిని మదన్మోహన్, చెరుకూరి శ్రీనివాస్, మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు ,అంబాలా ఆగయ్య గౌడ్, వేముల బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్, సిద్ధిరాములు, సిరిపాటి రామదాసు, ఇరుగు ప్రకాష్, భాస్కర్ రెడ్డి, డిడిగా రమేష్, మల్లేష్,దాసరం శ్రీనివాసరెడ్డి,నడిగొట్టు శ్రీకాంత్,నడిగొట్టు బిక్షపతి,మల్లేశం, నీల రమేష్, కొండ హరికృష్ణ ,కొక్కలకొండ బాబు, ఎద్దు నాగయ్య ,మల్లం శీను,



భాగ్యలక్ష్మి , జీడి కంటి రేణుక, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

*రఘునాథపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*

మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని ఖిలా షాపూర్ గ్రామంతోపాటు మండల కేంద్రంలో వనిత టీ స్టాల్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని, మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గొరిగె రవి, సీసీ లు ఎల్ల స్వామి, రినావతి,



## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తాం..

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్


*జనగామ టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త:*



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జనగామ మార్కెట్ ని ప్రజా ప్రభుత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో నూతన 5000 మెట్రిక్ టన్నుల గోదా నిర్మాణం తో పాటు మార్కెట్ యార్డ్ నందు సోలార్ లైటింగ్ ఏర్పాటు, లింగాలగణపురం , రఘునాథపల్లి మండలాల్లో మండలాల్లో ఉన్న 5000 మెట్రిక్ టన్నుల నా వాడు గోదాలకు రోడ్ల నిర్మాణం చేపట్టడం గురించి అలాగే పెండింగ్లో ఉన్న పనుల ను తొందరగా పూర్తి చేస్తామని, సమావేశంలో తీర్మానాలు చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న కార్మికుల కోసం సంఘం నాయకులు నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలని లిఖితపూర్వకంగా రాసి అందించారు. కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు, డైరెక్టర్లు బన్సీ నాయక్, నామాల శ్రీనివాస్, కొండల్ రెడ్డి, నరసింహారావు, మోహన్, కుమార్, రమేష్, సిద్దేష్, రవీందర్, ఏఎంసి సూపర్వైజర్ బొట్ల శ్రీనివాస్ హమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా జోగిపర్తి ఉపేందర్

*నర్మెట, నవంబర్ 8 ప్రభాతవార్త :*



నర్మెట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన జోగిపర్తి ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కార్యవర్గం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఎన్నికల నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా గొడిశాల శ్రీనివాస్, కోశాధికారిగా మిర్యాల గోపీచందర్, గౌరవ ధ్యక్షుడుగా మెతుకు సత్యనారాయణ, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పీఠం ప్రతిష్టాపన చేశారు. కార్యక్రమంలో సరాబు మధు, రామిని శివరాజు, రామిని రాజు, మెతుకు మధు తదితరులు హాజరయ్యారు.

## కేయూ జూడో మహిళ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయు, నవంబర్ 8 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జూడో



మహిళల జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భోపాల్ లోని సేజ్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులకు కేయూ వైస్ ఛాన్సర్ ఆచార్య ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అభినందనలు తెలిపారు.

# విప్లవోద్యమ చుక్కాని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి







### ప్రతి ఘటన పోరాట నిర్మాత. భారత విప్లవోద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి
### ఎం. డేవిడ్ కుమార్ సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు

**నకిరేకల్. ప్రభాతవార్త. నవంబర్08** నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సభ సిపిఐ( ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సాగర అధ్యక్షతన జరిగింది ముందుగా నగరికల్ పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగిందిఈసభ కు సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు యం. డేవిడ్ కుమార్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ భారత విప్లవొద్యమానికి చంద్ర పుల్లారెడ్డి దిశ, దశను నిర్దేశించిన విప్లవ చుక్కాని అని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను మధ్యలోనే వదిలేసి విప్లవొద్యమంలో అస మానతలు లేని సమాజం కోసం నిరంతరం తపించి రివిజనిజానికి, నాయా రివిజానిజానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ సిద్ధాంత కర్త చంద్ర పుల్లారెడ్డి . అడివి లో అడుగుబెట్టి గోదావరి ప్రాంతంలో పార్టీని విస్తరింప చేసి ఆదివాసిలకు అండగా నిలిచారు. వేలాది ఎకరాలు భూమిని పంచి పెట్టి 14రాష్టాల కు విప్లవొద్యమాన్ని నిర్మించా డు . పొట్ల రామ నర్స య్య, నీలం రామ చంద్రయ్య, బత్తుల వెంక టేశ్వర్ రావు ల నుండి మొదలు బూటకపు ఎన్ కౌంటర్ లో అమరులైన కా, లింగన్న, బాటన్న,మారోజు వీరన్న, దొరన్న, కృష్ణారెడ్డి, శంకరన్న, రంగవల్లి,పజ్జూరు కృష్ణారెడ్డి లతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యానాల మల్లారెడ్డి, విక్రమ్, చంద్రారెడ్డి, జెన్ను, పలస బిక్షం, బూరుగు అంజన్న, గడ్డం అమృత రెడ్డి, పిడమర్తి వెంకన్న, అలుగుబెల్లి, కాకి లక్ష్మారెడ్డి, యానాల వీరారెడ్డి లాంటి ఎంతోమంది విప్లవ కారులు పీడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడి అమరులయ్యారు. వారు. దోపిడీ, పీడన, అసమానతలు రద్దు కావాలని కోరుకొని నూతన సమాజం కోసం కలలు కన్నారని అన్నారు. వారి ఆశయ సాధనలో అశేష ప్రజానీకాన్ని పోరాటం వైపు మళ్లించారు.నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూలం విదా నాలను అనుసరిస్తూ ఫాసిస్ట్ పాలనను వేగవంతం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ను అందలం ఎక్కిస్తుంది. కార్పొరేట్ అభివృద్దే దేశ అభివృద్ధిగా ప్రచారం చేస్తుందని తెలిపారు. దేశ సంపదను అదాని, అంబానీ లకు కట్ట బేడుతుందని, అడవి సంపద ను కొల్లగొట్టడానికి ఆపరేషన్ కాగార్ పేరుతో ఆదివాసులను, మావోయిస్టులను హత్యలు చేస్తుంది. రాష్ట్రములో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారం టీలు అమలు కావడం లేదని అన్నారు. రైతు పంటను కొనుగోలు చేయడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యం గా వ్యవహారిస్తోందని అన్నారు. అమరవీరుల స్ఫూర్తి తో పాలకులు అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై బలమైన విప్లవ పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, బొమ్మిడి నగేష్, కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు గజ్జి రవి. పి. వై. ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి బి. వి చారి,ఐ ఎఫ్ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటిశంకర్, మామిడి ఎల్లయ్య, అంబటి నర్స య్య, బీరెడ్డి సత్తిరెడ్డి,సిలువరు జానయ్య,వేముల శంకర్, రావుల లింగయ్య,పి. ఓ.డబ్ల్యూ నాయకులు గజ్జి లక్ష్మి, పి.డి.ఎస్.యూ నాయకులు లోకేష్, బొంగరాల నర్సింహా, చెరుకు సైదులు, కుంభం వెంక టేశ్వర్లు, అంబటి వెంకన్న,ప్రభాకర్, చైతన్య, యశోద, పార్వతమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా ఈ నెల 17న ఛలో ఢిల్లీ

### దళిత ఆత్మగౌరవ ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి.
### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.



**నకిరేకల్ ప్రభాతవార్త. నవంబర్. 08** నకరికల్ లోని ఎస్ ఎస్ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎం. ఆర్ .పి. ఎస్. ఎం. ఎస్ .పి అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూర వెంక టేశ్వర్లు మాదిగ అధ్యక్షతన జరిగిందిదేశ రాజ ధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థగా ఉన్న సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగి నెల రోజులు కావస్తున్న ఇప్పటికీ కేసులు నమోదు చేయక పోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 17 న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని , డిల్లీలో పెద్ద ఎత్తున దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నా మని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, లీలీశి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు అన్నారుఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లా డుతూ " సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నెల రోజుల కావస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిరక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే డిల్లీ పోలీసులు కేసు నమోదు చేయడంలో నిరక్ష్యం వహించారు. న్యాయవ్యవస్థ ,జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించు కుండా కుల వివక్షతను పక్షపాతాన్ని చూపాయి. అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నా ము.కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిరక్ష్యం చేసినా సహించేది లేదు.చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 17 న ఛలో ఢిల్లీ " దళితుల ఆత్మగౌరవ ర్యాలీ" నిర్వ హిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మ గౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో లీళిశిళీ, భువనగిరి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ లీళిశి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ లీళిశిళీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న లీళిశిళీ రాష్ట్ర నాయకులు లీళిశి జాతీయ, నాయకులు మాచర్ల సైదులు మాదిగ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ లీలీళీ జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కములమ్మ లీళిశి నల్లగొండ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ మడుపు శ్రీనివాస్ మాదిగ మాచర్ల సుదర్శన్ వంగూరి ప్రసాద్ గాదె రాజు, కారుపాటి అంబేద్కర్ నకిరేకంటి వెంకటరత్నం బట్ట శ్రీను నల్ల స్వామి, బాకీ వెంకన్నపాల్గొన్నారు




## అద్దెలోని బాయ్ .నక్కలపల్లి రోడ్డు పనుల ప్రారంభించిన మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి



**శాలిగౌరారం ప్రభాతవార్త నవంబర్ 8** శనివారం రోజు నల్గొండ జిల్లా శాలి గౌరారం మండలం భైరవుని బండ గ్రామంలో భైరవుని బండ గ్రామం నుండి అద్దెలోని భాయి నుండి నక్కల పల్లి రోడ్డు కు ఈరోజు ఎం జి ఎన్ ఆర్ ఈజీ యస్ లో రోడ్డు మంజూరు కాగా ఈరోజు రోడ్డు ఇరు వైపులా విస్తరించి ఉన్నా కంపా చేట్ల ను తొలగించే పనులను ఎక్స్ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి ప్రారంభించాడము జరిగింది ఈ కార్య క్రమంలో గ్రామా శాఖ అధ్యక్షులు పడ లా శేంకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి యూత్ గ్రామా శాఖ అద్యకుడు వాడపల్లి రాజు ఎక్స్ వార్డ్ మెంపర్ గోగు రాధ మధుసూదన్ రెడ్డి ఎక్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈదులకంటి శెంకర్ పులిగిళ్ళ నరసింహ ఈదుల కంటి శేంకర్ లింగయ్య మీసేవ కృష్ణ సంకటి శెంకర్ పాటి మీది యాదయ్య ఈదుల కంటి యాదయ్య రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ మాజీ కౌన్సిలర్ దుబ్బ రూప. కి నివాళులర్పించిన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల.సుకన్య. శ్రీనివాస్



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 8** నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నల్గొండ టౌన్ మాజీ కౌన్సిలర్ దుబ్బ రూప నిన్న అనారోగ్యంతో మృతి చెందగా నల్గొండ టౌన్ లో వారి నివాసంలో పార్టీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బోనస్ కోసం ట్రక్ షీట్ మిల్లులో ధాన్యం విక్రయం

**మిర్యాలగూడ. నవంబర్ 8 ప్రభాతవార్త** వరి ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కోసం ట్రక్ షీట్ రాయించిన ఇద్దరు రైతులు ధాన్యాన్ని పీఏ సీ ఎస్ కేంద్రానికి తరలించకుండా...ఓ రైస్ మిల్లులో విక్రయించిన విషయం శనివారం మిర్యాలగూడలో వెలుగుచూసింది. వివరాలు పరిశీలిస్తే....మిర్యాలగూడ, త్రిపురారం మండలాలకి చెందిన ఇద్దరు రైతులు తమ పొలంలో పండిన 741బస్తాలు(296 క్వింటాళ్ల) ధాన్యాన్ని మిర్యాల గూడలోని అవంతీపురం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో విక్ర యించేందుకని సంబంధిత అధికారి వద్ద ట్రక్ షీట్ రాయించుకున్నారు. అయితే ఆ ధాన్యాన్ని పీ ఏ సీ ఎస్ కొనుగోలు కేంద్రానికి తరలించకుండా మిర్యాలగూడలోని శివ సాయి రైస్ మిల్లుకు తరలించారు. జిల్లాలో ఇప్పటి వరకు బీపీటీ ధాన్యాన్ని గింజకూడా కొనుగోలు చేయలేదని అధికారులు పేర్కొంటుండగా, అవంతీపురం కొనుగోలు కేంద్రంలో 296 క్వింటాళ్ల ధాన్యానికి ట్రక్ షీట్ రాయించి ధాన్యం తీసుకురాక పోవడంతో అధికారులు పట్టించు కోలేదు. తీరా ట్రక్ షీట్ పొందిన ఇద్దరు రైతులు ఆ ధాన్యం మిల్లుకు తరలించడం సమస్యగా మారింది. ప్రభుత్వం అందించే బోనస్ ను కాజేసేందుకే రైతులు ఇలా చేశారని ఆరోపణలు వస్తుండగా, ఈ విషయంపై వ్యవసాయ అధికారులు విచారణ సాగిస్తున్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

*రామన్నపేట,నవంబర్ 8 ప్రభాతవార్త*

పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అకాల వర్షంతో దెబ్బతిన్న పత్తిని ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి నాటి నుండి పేదల ప్రక్షాన నిలబడుతుందని, నేటికీ దేశంలో చెక్కుచెదరని పార్టీ ఉంది అంటే అది సిపిఐ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోసం హైదరాబాద్ నుండి బస్సు జాతా ప్రారంభమై ఈనెల 20, 21 న యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజానాట్యమండలి కళాకారులు, స్వాగతం పలికి బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు.ఎర్ర రమేష్ అధ్యక్షత



వహించిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహా, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరు భగవంత, గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి కృష్ణ, జగన్నాథం, పెండం రవీందర్, మీసం గాలయ్య, పట్ల నరసింహా, రచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందవేర్ లో నాణ్యత ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు చేయడమే లక్ష్యం

*బీబీనగర్, నవంబర్ 8 ప్రభాతవార్త:*

హిందు వేర్ సంస్థ నాణ్యత ప్రమాణాలతో కూడిన వస్తువులను ఉత్పత్తి చేసి తద్వారా వినియోగదారుల నమ్మకాన్ని పొందడమే లక్ష ్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వివేక్ తివారి తెలిపారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలో గల హిందు వేర్ పరిశ్రమలో శనివారం నాణ్యత, ప్రమాణాల వారోత్సవాల ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత పై నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసే విధంగా వారం రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. నాణ్యత అంటే కేవలం మాట మాత్రమే కాదు ప్రతి ఉత్పత్తి ప్రతి హామీ ద్వారా తయారు చేసేది నమ్మకం అని తెలిపారు. పరిశ్రమలో రోజురోజుకు నాణ్యత ప్రమాణాలను బలోపేతం



అయ్యే సంస్థ సాంస్కృతిగా మారిందని తెలిపారు. అనంతరం కార్మికులకు బహుమతులను ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ కార్మిక యూనియన్ అధ్యక్షులు గాదె నరేందర్ రెడ్డి, కంపెనీ యాజమాన్యం, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## మహదేవపురంలో...కొనసాగుతున్న ప్రతిష్ట మహోత్సవాలు

**కొనసాగుతున్న ప్రతిష్ట మహోత్సవాలుఉత్సవాలలో**

**పాల్గొన్న హంపి పీఠాధిపతి జగద్గురువులు**

బీబీనగర్, నవంబర్ 8 ప్రభాతవార్త:





యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో గల రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, ఉవ ామహేశ్వర ఆలయాల్లో పార్వతి అమ్మవారు, గణపతి, సుబ్రహ్మ ణ్యస్వామి, వీరభద్ర, నంది, సింహం, బలిపీఠం, ప్రతిష్ట మహోత్సవాలు శనివారం కొనసాగాయి. ఈ ప్రతిష్ట మహోత్సవాల్లో హంపి పీఠాధిపతి జగద్గురువులు ఆది శంకరాచార్యులు శ్రీశ్రీశ్రీ విద్యకరణ్య భారతి స్వామి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం గణపతి పూజ, స్వస్తి పుణ్య వాచనం, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, నవగ్రహ, వాస్తు, యోగిని క్షేత్ర పాలక, సర్వతోభద్ర మండల రచన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, చండీ పారాయణం, సప్తశతి హవలము, స్థాపిత దేవతా పూజ, జలాధివాసం, హారతి, మంత్రపుష్పం,అవధారములు కార్యక్రమాలను పేద పండితులు శ్రీ పాలెపు రామకృష్ణ శర్మ, శ్రీమన్నారాయణ చార్యులు,జై జైశ్రీరామ్ లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవాల భాగంగా జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషనర్ హుస్సేన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కావాడపు శివారెడ్డి,ఈవో రుద్ర వెంకటేశం మాజీ ఛైర్మన్ దండెం అనిత ప్రభాకర్, విగ్రహ దాతలు తంతరపల్లి సులోచన రామచందర్ గౌడ్, ఆకుల ప్రసన్న శ్రీనివాస్, ప్రతిష్టా దాతలు అర్చన హృదయ కుమార్ రెడ్డి, సరిత అగర్వాల్ పంకజ్ అగర్వాల్, రమ్యా రెడ్డి, అభిలాష్ రెడ్డి, రాజ్యలక్ష్మి ్మ వేణుగోపాల్, సహాయ కమిషనర్ కె భాస్కర్, ధర్మకర్తలు కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీజీ జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.భట్టుగూడెం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం...మండలంలోని బట్టుగూడెం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత, షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణాల్లో శివలింగం, మహా నంది విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శనివారం ప్రారంభమైనట్లునిర్వాహకులు కాటేపల్లి ఆంజనేయులు తెలిపారు. శనివారం నుండి పదవ తేదీ వరకు ప్రతిష్ట మహోత్సవాలు వేద పండితులచే నిర్వహించనున్నారు. 10వ తేదీన శివలింగ, గణపతి, నంది, జంట నాగుల విగ్రహ ప్రతిష్ట, బలిహారణం, పూర్ణహుతి, మంగళహారలతో ప్రతిష్ట మహోత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.






## హాలో మాల చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ నవంబర్ 8 ప్రభాతవార్త*




హాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని తెలంగాణ జాతీయ మాల మానాడు స్టీరింగ్ కమిటీ మెంబర్ గోల్డ్ సైదులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని చర్చి రోడ్డు లో వినోబా నగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జిల్లా అధ్యక్షులు బోగరి విజయ్ కుమార్ చేతుల మీదుగా హాలో మాల చలో ఢిల్లీ కరపత్రాన్ని కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ హాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో మాలలు తరలి రావాలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం, ప్రతి గ్రామాల నుండి మాలలు తరలి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట నాయకులు కోడిరెక్క శౌరి, న్యాయవాది పెయ్యల ప్రసాద్, రాష్ట్ర సోషల్ మీడియా నాయకులు జోసఫ్, మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు భైరం గురవయ్య, శివనేని మట్టయ్య, గండమల్ల వికాస్,చింతపల్లి శివ,రవి, బండ్ల వెంకన్న,గూడూరు రవి వెలిజాల,ఏడుకొండలు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక పోరాటలకు నియంతలైన గద్దె దిగాల్సిందే

*రామన్నపేట, నవంబర్ 8 ప్రభాతవార్త:*




సంఘటీతంగా తిరగబడితే ఎంతటి నియంతలైన గద్దె దిగాల్సిందేనని ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామలను చుస్తే అర్ధం అవుతుందని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో శనివారం సీఐటీయు జిల్లా నాలుగో మహాసభలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 300మంది 17 మండలాల నుండి వివిధ రంగాల నుండి కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. పారంభసూచికంగా అరుణపాతాకాన్ని జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ఆవిష్కరించాగా నాయకత్వం, ప్రతినిధులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్. వీరయ్య మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని, దేశాన్ని ఆదానిఅంబానిలకు తాకట్టు పెట్టిందని ఆరోపించారు.న్యూయార్క్, శ్రీలంక స్పూర్తితో కార్మిక వర్గం మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలను ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన పనిగంటల పని విధానాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచ్చేస్తుందని, బీజేపీ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల విషయంలో తేడాలేదని అన్నారు. అనంతరం జిల్లా మహాసభలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాట కార్యాచారణకు పలు తీర్మానాలు ఈ సమావేశంలో చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గొరిగే సోములు, ఎండీ. పాషా, చిలువేరు రమా కుమారి,దోనూరి నర్సిరెడ్డి,తుర్కపల్లి సురేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, సుబ్బురు సత్యనారాయణ,పైళ్ళ గణపతి రెడ్డి, మాయ కృష్ణ,నకిరేకంటి రాము, ఆడిమూలం నందిశ్వర్,స్వప్న, కోట సంధ్యా రాణి, బందెల బిక్షం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

ఐద్వా పట్టణ సహాయ కార్యదర్శి మాటూరి కవి

*భువనగిరి రూరల్ నవంబర్ 8 ప్రభాతవార్త*

: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఐద్వా పట్టణ సహాయ కార్యదర్శి మాటూరు కవిత అన్నారు. ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం పట్టణ కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోఎన్ని చట్టాలు ఉన్నా మహిళల పై తీవ్రమైన దాడులు,అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయని అన్నారు. యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలరాస్తూ కుల దుహంకార హత్యలు దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలను అసభ్యంగా, అశ్లీలంగా క చిత్రీకరించడంతోపాటు, అందాల పోటీల పేరుతో మార్కెట్ సరుకుగా దిగజారుస్తున్నారని,సమాజంలో స్త్రీలు బాలికల పైన



హింస అత్యాచారాలుపై కఠినమైన చట్టాలతో పాటు సామాజిక వ్యవస్థలో మార్పు తీసుకురావాలని అన్నారు.హైదరాబాదులో జరుగుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిరేకార్ మోనిక, లావణ్య, విద్య, శారద, శైలజ, అస్మా బేగం లు పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

భువనగిరి ఏరియా హాస్పిటల్‌లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, పోలిశెట్టి అనిల్ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించారని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభించారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి అనేక ప్రజా హిత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, గుడి చైర్మన్ కుక్కదువు అశోక్, జంగిటి వినోద్, కంసాని వెంకటేష్, కట్కామోజు ఉపేంద్ర చారి, హీరే కార్ రమేష్, చిన్నం శ్రీనివాస్, ఎండి ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

సిపిఎం డిమాండ్

*గుండాల నవంబర్ 8 ప్రభాతవార్త*

గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.శనివారం నూనెగూడెం గ్రామంలో పాత పంచాయతీ భవన సమీపంలో ఉన్న శిలాఫలకం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్) కింద రూ.20 లక్షలు కేటాయించి, 2023 అక్టోబర్ 5న అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీత శంఖుస్థాపన చేశార న్నా రు.అదే పనికి ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య 2025 జనవరి 24న తిరిగి శంఖుస్థాపన చేశారు. కానీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఆయన విమర్శించారు.గ్రామాభివృద్ధిపై పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని ఆయన





మండిపడ్డారు. వెంటనే గుండాల మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు నూనెగూడెం గ్రామాన్ని సందర్శించి పాత భవనాన్ని పరిశీలించి, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ్ణా పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నేవూరి మల్లారెడ్డి, గన్న మల్లారెడ్డి, అండెం పద్మారెడ్డి, రాంరెడ్డి, బిక్షంరెడ్డి, తొట్ల మారయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని సీఎం రేవంత్ రెడ్డికి పిండా ప్రధానం

*వలిగొండ, నవంబర్ 8 ప్రభాతవార్త*

> మూసీ అభివృద్ధి, భీమలింగేశ్వర ప్రాజెక్టులపై హామీలను నిలబెట్టుకోని సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఆగ్రహంవలిగొండ మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం

నది అభివృద్ధి, భీమలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, వంతెన ఎత్తు పెంపు వంటి ముఖ్యమైన హామీలను నిలబెట్టుకోలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ విన్నితమైన శైలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు.గత ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా వలిగొండ మండలం సంగెం గ్రామంలోని భీమలింగేశ్వర స్వామిని దర్శించుకొని, మూసీ నది ప్రక్షాళనకు, వంతెన ఎత్తు పెంపుకు, ఆలయ అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కానీ ఏడాది గడిచినా ఒక్క పనీ ప్రారంభం కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ విమర్శించారు.ఈ నేపథ్యంలో మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొనిమాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వలిగొండ ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేశారన్నారన్నా రు. ఇప్పటికైనా భీమలింగేశ్వర స్వామికి ఇచ్చిన మాటను నెరవేర్చాలని, లేదంటే జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఇచ్చిన హామీ ఏ ఒక్కటైకూడా ఏడాది గడిచిపోతున్న ఏ ఒక్కహామీ అమలకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారునిరసన సందర్భంగా భీమలింగేశ్వర స్వామి వద్ద పాలాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డికి మూసి నది ఒడ్డున బిజెపి నేతలు పిండ ప్రదానం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో కొంత గందరగోళం నెలకొంది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్, భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి, రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, మంద నరసింహా, కందుల తానేష గౌడ్, రామ నర్సు, మత్స్యగిరి, వివిధ మండలాల అధ్యక్షులు సురేష్ రెడ్డి, సదానందం గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మహిళా కార్యకర్తలు, గ్రామ స్థాయి నాయకులు, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.







## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్ నవంబర్ ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్మారక భవన్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పప్పు రాజు గౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, భార్గవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

*చౌటుప్పల్ , నవంబర్ 8ప్రభాతవార్త*



దాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యమును వేగవంతంగా కాంటాక్ట్ చేయాలని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. వర్షాలు తగ్గుముఖం అయిన సందర్భంగా మిగిలిన ధాన్యమును వేగవంతంగా కాంటాలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం యాదయ్య, సిసి నరసింహ, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, కోశాధికారి శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎదగాలి..

మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య



*మిర్యాలగూడ. నవంబర్ 8 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత గురుకులాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయి కి ఎదగాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య ఆకాంక్షి ంచారు. శనివారం బీసీ గురుకులాల జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరై గురుకులాల సొసైటీ సీ ఎస్ డీ శ్రీనివాస్ తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల నిర్వాహకులకు విజేతలకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ ఉమా దేవి మాట్లాడుతూ విజేతలు ఈ నెల 11 నుంచి జరిగే జిల్లా స్థాయి పోటీలో ఆడాల్సి ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్షి మ,ఏ ఎస్ ఐ రాములు, మాడ్గులపల్లి ఎస్ ఓ సునీత, పీడీలు శ్రీనివాసరావు,భాస్కర్, ప్రియదర్శిని, అరుణ, ఉపాధ్యాయులు రజిత,సునీత తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి హోటల్లోకి దూసుకెళ్లిన భారీ కంటైనర్ లారీ త్రుటిలో తప్పిన పెను ప్రమాదం




హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్ 08, ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో భారీ కంటైనర్ లారీ అదుపుతప్పి హోటల్లోకి దూసుకెళ్లిన ఘటన శుక్రవారం రాత్రి పొద్దుపోయాక జరిగింది . స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ వైపు నుండి మిర్యాలగూడ వెలుతున్న భారీ కంటైనర్ పట్టణంలోని ఇందిరా సెంటర్ లో ని మలుపువద్ద అదుపు తప్పి విద్యుత్ స్థంబాన్ని డీకొట్టి హోటల్ లోకి దూసుకు వెళ్లింది.లారీ డీకొట్టటంతో విద్యుత్ స్థంభం పూర్తిగా ధ్వంసం అయి విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది . స్థంబానికి ఉన్న కేబుల్, ఇంటర్నెట్ కేబుల్స్ తెగిపోవడంతో సేవలకు అంతరాయం కలిగింది . హోటల్లోని గ్యాస్ స్టవ్ లు , సామానులు ,కౌంటర్లు స్వల్పంగా ధ్వంసం అయ్యాయి. జడ్చర్ల నుంచి కోదాడ నేషనల్ హైవే 167 నిర్మించేటప్పుడే పట్టణంలోని జంక్షన్ లో డిజైనింగ్ లోపం వల్ల ప్రత్యేక రౌండ్ ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి . నిత్యం పదుల సంఖ్యలో టిఫిన్ కోసం హోటల్ వద్ద బిజీగా ఉండే హోటల్ లో ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రాణ నష్టం తప్పిందని ఇప్పటికైనా అదికారులు స్పందించి సర్కిల్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు . జరిగిన ప్రమాద ఘటనపై విద్యుత్తు అదికారుల ఫిర్యాదు తో లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మోహన్ బాబు తెలిపారు .

## అవినీతికి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్ ది



కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గతంలో ప్రజలను మోసం చేసి అవినీతికి పాల్పడ్డ చరిత్ర బి ఆర్ఎస్ పార్టీదని మళ్లీ మాయమాటలు చెప్పి జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొం దాలని చూస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు.శనివారం జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు బోరబండ, కార్మిక నగర్, రహమత్ నగర్, యూసుఫ్ గూడా తది తర ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిం చాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల సభల్లో వారు మాట్లా డుతూ మతం పేరుతో బిజెపి ప్రజల ముందుకు వస్తుందని వారిని గెలిపించిన ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నా రు.నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అన్ని పార్టీలకు బుద్ధి చెప్పి నిరంతరం అభివృద్ధికి పాటుపడే కాంగ్రె స్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మూల మధుకర్ రెడ్డి, భాదావత్ నాగరాజు, భూక్యా నాగేంద్రబాబు, రవి, పుల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నా రు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : హైదరాబాద్ జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శని వారం బోరబండ,రహమత్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కామేపల్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రేవం త్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో చారిత్రాత్మ క అభివృద్ధి జరుగుతుందన్నారు.చేసిన అభివృద్ధి సంక్షేమమే జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు నాంది పలుకుతాయి అన్నారు.

## రామాలయానికి పల్లకి బహుకరణ



హుజూర్ నగర్ రూరల్, నవంబర్08,ప్రభాతవా మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని రామాలయానికి స్థానిక భక్తులైన బబ్బెళ్లపాటి వెంకట రామారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శనివారం టేకు పల్లకిని బహుకరించారు. మొదట అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, కంకణ ధారణ చేశారు. నూతనంగా తయారు చేయించిన పల్లకికి సంప్రోక్షణ చేసి పూలమాలలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. సీతా,లక్ష్మ ణ సమేత రామచంద్రస్వామి పల్లకిలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. భక్తులే బోయిలుగా దేవాలయంలో జరిగే వివిధ ఉత్సవాలలో, పండుగలలో ఈ పల్లకిని వినియోగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.అనంతరం దాతను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి,స్వామి వారి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దామోదరా చార్యులు, అరుణకుమారి, వెంకట విశ్వనాథ రావు, నాగ మల్లేశ్వరి, వెంకట సాయి మహేశ్వర్, వెంకట విహిత, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## మూసీనదిలో బాలిక గల్లంతు.

## బాలిక కోసం గాలింపు చేపట్టిన అధికారులు

నేరేడుచర్లనవంబర్ 8 ప్రభాతవార్త



నేరేడుచర్లమండలం సోమప్ప దేవాలయం సమీపంలోని మూసీనదిలో కొమ్రాజు సుస్మిత(13) గల్లంతైన సంఘటన శనివారం జరిగింది, ఎస్ఐ రవిందర్ వివరాల ప్రకారం సోమారం గ్రామానికి చెందిన సుస్మిత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసిస్తుంది శనివారం పాఠశాలకు సెలవు కావడంతో తాను తాయారు చేసిన మట్టి గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం కోసం అదే పాఠశాలో నాల్గొవ తరగతి చదువుతున్న అశ్విని, దీక్షతతో కలిసి సోమప్ప ఆలయం సమీపంలోని మూసీనదికి వెళ్లింది. నిమజ్జం చేసే సమయంలో నీటి ప్రవాహం ఎక్కువగా రావడంతో కొట్టుకపోయిందని, అక్కడే ఉన్న ఇరువురు బాలికలు పెద్దగా కేకలు వేయడంతో సమీప పొలాల్లో ఉన్న వారు వచ్చి చూడగా సుస్మిత కనిపించలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్నామని, హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, నేరేడుచర్ల తహసీల్దార్ సైదులు ఆధ్వర్యంలో రిస్క్యూ టీం. గ్రామస్తులతో కలిసి బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సుస్మితతో పాటు ఒక సోదరి, సోదరుడు ఉన్నారని, తండ్రి కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు

## రఘునాథ్ పురం మేనేజర్, సస్పెండ్,

రాజాపేట, నవంబర్ 8 ప్రభాతవార్త మదర్ డైరీ పరిధిలోని రాజాపేట మండలం రఘునాథ్ పురం బి. సి. యు. మేనేజర్ శేఖర్ రెడ్డి ని, మరో ఉద్యోగి రాజు లను సస్పెండ్ చేసి, బాలరాజు ను హయత్ నగర్ కు అటాచ్ చేశారు. ఇటీవల జరిగిన పలు సంఘటనల వల్ల ఉత్తర్వులు విలువడ్డాయి.






## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



నేరేడుచర్లనవంబర్ 8 ప్రభాతవార్త నేరేడుచర్ల లో నిఅయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మాల దరించిన స్వాములకు పట్టణానికి చెందిన దొంతిరెడ్డి, వెంకటరమణా రెడ్డి, దొంతిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డిలు అన్నదాన ప్రసాద వితరణ చేశారు, ఆలయంలో పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప మాల దరించిన స్వాములకు అన్నప్రసాద పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, సంధ్య, శివ చరణ్ రెడ్డి, గురు స్వాములు చిన్నపల్లి శ్రీనివాస్, సైదిరెడ్డి, స్వాములు దుర్గారావు, సురేశ్, సత్యనారాయణ రెడ్డి, తిరుపతిరావు, శ్రీనివాస్, రాకేష్, గోపి, విజయ్, ప్రభాకర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సంకట హర చతుర్థి అభిషేకములు అర్చనలు



మేళ్ళచెర్వు నవంబర్ 08 ప్రభాత వా స్థానిక శ్రీ గణపతి స్వామి ఆలయములో సువర్ణ కాలనీలో వేంచేసియున్న విఘ్నేశ్వర స్వామి ఆలయములో శనివారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాలలో భాగంగా సంకట హర చతుర్థి అభిషేకములు, అర్చనలు, దీప ప్రార్థనలు, వైభవంగా జరిగాయి. శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీల సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్స వ కార్యక్రమాలలో భాగంగా ఆకాశ దీపోత్స వములు అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ల శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూరెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన గురుకుల జోనల్ స్థాయి క్రీడలు....

## ఓవరాల్ ఛాంపియన్షిప్ దక్కించుకున్న ఘన్ పూర్....

*రాజాపేట, నవంబర్ 8, (ప్రభాతవార్త) :*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదకొండవ జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో



మూడవ రోజు ముగింపు రాజాపేట గురుకుల పాఠశాలలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా రాజాపేట ఎస్సై అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని, విద్యార్థి దశ నుండే కష్టపడడం అలవాటు పరుచుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నుండి వచ్చిన పిల్లలే ఉన్నత శిఖరాన్ని అధిరోహిస్తున్నారని, వ్యక్తి జీవితంలో క్రీడలు ఎంతో ప్రభావితం చేస్తాయని, ముఖ్యంగా శారీరక,మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. గురుకుల పాఠశాల స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ పదకొండవ జోనల్ స్థాయి ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనిల్ బ్యాంక్ ఎంప్లాయ్ నుండి ఎస్సై స్థాయి వరకు వెళ్లడం ఎంతో గొప్ప విషయమని విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు బహుమతుల ప్రధానం జరిగింది. .క్రీడ



పోటీలను డిసిఓ. పి.సుధాకర్,యాదాద్రి జిల్లా ప్రిన్సిపల్స్ క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్, పిడి కిషన్,పిడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ వేణు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుష్కర వార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న లోటస్ టెంపుల్.....

*యాదగిరిగుట్ట, నవంబర్ 8, (ప్రభాతవార్త):*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి చెంతన గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం ఆధీనంలోని శ్రీ మణిదీపేశ్వరి విశ్వజనని పరాశక్తి పీఠం, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవ్యాలయ లోటస్ టెంపుల్ 12 సంవత్సరముల (పుష్కర) వార్షికోత్సవం ఘనంగా జరిపేందుకు ఆలయ కమిటీ సభ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 12వ, తేదీ నుండి మూడు రోజులపాటు 14వ, తేదీ వరకు విశేష పూజా కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. వైదిక నిర్వహణ పాలకృతి సుధాకర గౌతమ శర్మ, గౌరీభట్ల శంకర శర్మ అర్చక బృందంలు చేపట్టనున్నారు. 11 వ, తేదీ సాయంత్రం శ్రీ మహాగణపతి పూజ, స్వస్తివాచనం, రక్షాబంధనం కార్యక్రమంతో మూడు రోజుల ఉత్సవాలకు శ్రీకారం చుట్టానున్నారు. 12వ, తేదీ బుధవారం ఉదయం రుత్విక్ గ్వరణం, అంకురారోపణ, అఖండ దీపారాధన, ధ్వజారోహణ, సకల దేవత ఆవాహన, కలశస్థాపన, నవ చండీ పారాయణములు, మూలమంత్ర జపములు మధ్యాహ్నం యాగశాల ప్రవేశం, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవతా



హవనం సాయంత్రం ప్రదోష పూజ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరగనుండగా, 13వ, తేదీ ప్రాతఃకాల పూజ స్థాపిత దేవత పూజలు, హోమములు, మూలమంత్ర జపములు, నవ చండీ పారాయణం 10 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ హోమం 11 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం సాయంత్రం 6 గంటలకు మంగళహారతి మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. చివరి రోజు 14వ, తేదీ శుక్రవారం ఉదయం స్థాపితా దేవతా పూజతో ప్రారంభమై 8 గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచామృత నిజాభిషేక శతకటాభిషేకము అనంతరం రుద్రహోమం, చండీ సప్తశతి హవనం, మహాబలి నివేదన, మహా పూర్ణాహుతి కుంబాభిషేకం, ధ్వజావరోహణము, రుత్విక్ సన్మానము కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 14వ, తేదీ శుక్రవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ అధ్యక్షులు బెజగం వెంకట నరసయ్య, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, దంపతులు వారి కుటుంబ సభ్యులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి దాతల సహకారం అందించనున్నట్లు చెప్పారు . పూజా కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు హాజరవుతున్నట్లు తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు పులిగిల్ల బాలరాజు ఆశీస్సులతో పాలకృతి నృసింహ రామ సిద్ధాంతి దివ్య ఆశీస్సులతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, అధ్యక్షులు బెజగం వెంకట నరసయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు పొద్దుటూరి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్, కోశాధికారి బచ్చు చంఢీశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు తెలిపారు. 12వ, వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయానికి పూర్తిగా రంగులు వేశారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సకల దేవతల ఆశీస్సులు పొందాలని వారు కోరారు.




## సీఎం పుట్టినరోజు సందర్భంగా స్వామివారి ఆశీస్సులను అందజేసిన అర్చకులు

*యాదగిరిగుట్ట ,నవంబర్ 8 ప్రభాతవా*



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట అర్చకులు జుబ్లీహిల్స్ లోని వారి నివాసంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి చిత్రపటా న్ని అందజేసి వేద ఆశీర్వచనాన్ని చేశారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా పశువులకు టీకాలు

*మోటకొండూర్, నవంబర్ 08, (ప్రభాతవార్త):*



జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ కు ఉచిత టీకాలు వేస్తున్నట్లు పశు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. శనివారం మండలంలోని చాడ గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలు పైబడిన ఆవులు మరియు గేదెలకు మొత్తం సుమారుగా 450 పశువులకు టీకాలు వేశామని అన్నారు.పాడి రైతులు పశువులకు జబ్బు వచ్చిన వెంటనే గ్రహించి టీకాలు వేస్తే జబ్బులు రాకుండా ఉంటాయని తెలిపారు. వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం జరుగు తుందని పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని అన్నారు. గాలికుంటు వ్యాధి టీకాలు వేయించటం వలన పశువులలో పాల సామర్థం తగ్గకుండా నివారించవచ్చునని అన్నారు. లేగ దూడలలో మరణాల సంఖ్య తగ్గించి ఆరోగ్యంగా ఎదగటానికి ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చాడ సుకు నందన్ రెడ్డి, వీరబోయిన మహేందర్ యాదవ్, ఎం అనిత, ఎల్ఎస్ఏ, ఎండి. అంజాద్, గోపాలమిత్ర వేణు రెడ్డి, కుమా రస్వామి, వెంకటేష్, అనిల్ రైతులు పబ్బతి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి, సుధాగాని నరసింహ, గుండెబోయిన రమేష్, రాఘవరెడ్డి, గుర్రాల మల్లయ్య, రాజబోయిన శ్రీశైలం, శివ, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు

## శోభారాణికి ఆత్మీయ సత్కారం

*రాజాపేట, నవంబర్ 8, ప్రభాతవార్త:*



కాప్రా మండల్ మహిళా మండలి అధ్యక్షురాలుగా బాధ్యత తీసుకున్న సందర్భంగా రాజాపేట కు చెందిన పబ్బోజు శోభారాణి ని అఖిలభారత విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాధం, బిజెపి నాయకులు డాక్టర్ మల్లె పూల వెంకటరమణ,వేణుగోపాల చారి,లక్ష్మణ చారి అఖిలభారత ఉపాధ్యక్షు రాలు వరలక్ష్మి లింగా చారి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సత్యనారాయణ పలువురు సినీప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



*ఆలేరు, నవంబర్ 8 (ప్రభాతవార్త)*

పట్టణంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎజాజ్ ఆధ్వ ర్యం లో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ముఖ్యమంత్రి దీర్ఘాయుష్షు, విజయవంతమైన పాలన కోసం ఆకాంక్షలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, ఎగ్గిడి యాదగిరి, ఎగ్గిడి శ్రీశైలం, కర్ణాకర్ రెడ్డి, బాల్ దే రాములు, చింతకింది మురళి, సత్యం, పిక్క శ్రీను, మెరుగు శ్రీధర్, జటాసిదులు, కుల నరసింహులు, కల్వకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, అంగిడి ఆంజనేయులు, ఆలేటి పాండు, వట్టిపల్లి శీను, కాజా కుమార్, పాము ఎండి షబ్బీర్, బరిగె శ్రీనివాస్, శివ గడ్డమీద సాయినాథ్, మొరిగాడి రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుగదిండ్ల వెంకటేష్ ఆర్థిక సాయం

*రాజాపేట, నవంబర్ 8, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో శనివారం అనారోగ్యంతో మరణించిన జంగం శిరీష కుటుంబానికి ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మానసిక ధైర్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరీం కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం

*మోటకొండూర్, నవంబర్ 08, (ప్రభాతవార్త):*

మండలంలోని నాంచారిపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో కరీం మృతి చెందిన విషయం తెలుసుకున్న స్నేహితులు కరీం తో పాటు చదివిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాడ గ్రామంలో 199192 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితు లు శనివారం కరీం కుటుంబాన్ని పరామర్శించి అతని కుమార్తెకు 52 వేలు రూపాయలు డిపాజిట్ చేసి బాండ్ అందజేసి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.రామ్ రెడ్డి,పోతగాని గోపాల్, కొండ బిక్షపతి,ఆడెపు శ్రీనివాస్, అల్లాడి రమణ, కుమారస్వామి, పబ్బతి కృష్ణారెడ్డి,ఎస్ వెంకటేశ్వర్లు, మర్రిపల్లి శ్రీనివాస్, మంత్రి ఉప్పలయ్య,ఫైళ్ల మల్లారెడ్డి, శ్రీశైలం,,అన్నెబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

తుంగతుర్తి . సెప్టెంబర్ 8.ప్రభాతవార్త.

క్రమశిక్షణతో మెలగాలని, క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయని గురుకుల పాఠశాల జోనల్ అధికారి అరుణ కుమారి స్పష్టం చేశారు.మూడు రోజుల పాటు కొనసాగిన 11 వ జోనల్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ గురుకులాల క్రీడలు శనివారం అట్టహాసంగా ముగిశాయి.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాలకు చెందిన 09 గురుకుల పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థుల ఆటపాటలతో సందడి నెలకొంది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, బతుకమ్మ ఆడారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి మాట్లాడుతూ మూడు రోజులుగా జరిగిన కబడ్డీ క్రీడల్లో ఛాంపియన్షిప్ అండర్ విభాగంలో 14 విభాగంలో పాలకుర్తి 17 విభాగంలో జాఫర్ ఘడ్ అండర్ 19 విభాగంలో అడ్డ గూడూరు విజేతలుగా నిలిచారు. వాలీబాల్ ఛాంపియన్ 14 విభాగంలో వెలిగొండ అండర్ 17 ఆలేరు అండర్ 19 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాలలో విజేతలుగా



నిలిచాయి అతడిటిక్స్ విభాగంలో 17 విభాగంలో ఆలేరు 19 విభాగంలో వెలుగొండ ఛాంపియన్షిప్ విభాగంలో 14 నాగ పూజిత పాలకుర్తి అండర్ 17 తేజశ్రీ ఆలేరు అనే 19 దివ్య ఆలేరు విజేతలుగా నిలిచారు మూడు విభాగాలలో అత్యధిక పాయింటు సాధించి విజయ గా నిలవడంతో జోనల్ స్థాయి చాంపియన్షిప్ గా పాలకుర్తి అడ్డగూడూరు గురుకుల పాఠశాలలకు ట్రోఫీలు అందజేశారు.ముగింపు వేడుకలో పాఠశాల డి సి ఓ శోభారాణి ,ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి, నకిరేకల్, తిప్పర్తి, కట్టంగూర్, నిడమానూరు , చందూరు ప్రిన్సిపాల్ లు,స్పోర్ట్స్ ఓవరాల్ ఇన్చార్జి జ్యోతిర్మయి, డాక్టర్ విజయ్ కుమార్, హెచ్ ఈ ఓ రవికుమార్, తల్లిదండ్రుల కమిటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య,పీడీ లు, పీఈటీ లు,మూడు జిల్లాల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## ఈనెల 15న లోక్ అదాలత్ వినియోగించుకోవాలి

తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త




కోర్టుల బారిన పడిన వారికి ఈనెల 15 తారీకు రోజున తుంగతుర్తి కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ ఉన్నది, కావున తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మీపైన ఉన్న కేసులను రాజీ చేసుకోవాలని తిరుమలగిరి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు ,భూమి పంచాయతీ లు, భార్య భర్తల పంచాయితీ,డ్రంకన్ డ్రైవ్ కేసులు, పిట్టి కేసులు రాజీ చేసుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## తెల్ల బంగారానికి కూలీల కొరత

**కూలీలు దొరకక పత్తిని చేన్లలో వదిలేసిన రైతులు.**

**కూలీలకు కిలోకు 17 నుండి 20 రూపాయల వరకు డిమాండ్.**

తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పండించిన పత్తి పంటలు రైతులు ఏరుకోవాలంటే కూలీలు దొరకక నానా విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు ఈ మధ్యకాలంలో అధికంగా వర్షాలు పడడంతో పత్తి పంట ఆశించినంత మేరకు పండక పోయినప్పటికీ ఎంతో కొంత పండింది కదా అన్న సంతోషం రైతులలో లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పండిన పంట కొద్దిగుప్పైన దగ్గరేసుకుని అమ్ముకున్నామని అన్న తరుణంలో మళ్లీ వర్షాలు పడి కూలీలు దొరకకపోవడంతో రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు కూలీలు దొరికిన కాడ 17 రూపాయల నుండి 20 రూపాయల వరకు కిలో చొప్పున కూలీలు వస్తున్నారని కిలో చొప్పున కానట్లయితే రోజుకు 400 నుండి 500 వరకు కూలీలు కూలి అడుగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తాటిపాముల గ్రామంలో కూలీల కొరతతో ఓ రైతు పత్తిని చేన్లోనే వదిలేసుకున్నానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి కాలం కాలేదని కాలం లేనప్పుడు అయినా ఉన్నప్పుడైనా బతుకము కానీ ఇలాంటి కాలం వచ్చి బతికే పరిస్థితి లేదని రైతు ఆవేదనతో వెళ్లవొచ్చుకున్నాడు ఇలాంటి సమయంలో ఉపాధి హామీ నుండి కూలీలను కేటాయించినట్లయితే రైతులకు కొంతవరకు మేలు జరుగుతుందని అక్కడి రైతులు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి సమయాలలో ఉపాధి హామీ పనులు పెట్టి కూలీలను ఇలాంటి పనులకు ఉపయోగించుకున్నట్లయితే కూలీల కొరత తగ్గుతుందని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో విజయం సాధించాలి

**డీ ఎస్పీ రాజశేఖర్ రాజు**




మిర్యాలగూడ. నవంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలో మిర్యాలగూడ క్రీడాకారులు విజయం సాధించాలని డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆకాంక్షి ంచారు. విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 5న నల్గొండలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండో పోటీలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీకి మిర్యాలగూడ క్రీడా కారులు ఎంపికయ్యారు. విజేతలు గా నిలిచిన క్రీడా కారులను శనివారం డీ ఎస్పీ రాజశేఖర్ రాజు తన కార్యాలయం లో ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ పవన్, నల్లపరాజు జానీ, విశ్వభారవి స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



.నూతనకల్.. నవంబర్ 08 ప్రభాతవార్త..

గీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్దన్ గౌడ్ కోరారు.శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి ఒక్కరు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కందాల శంకర్ రెడ్డి, సైదులు,గీత కార్మిక సంఘం నాయకులు తొట్ల అచ్చయ్య, లింగయ్య,శ్రీను,హరీష్, పులుసు లింగయ్య, ముత్తయ్య, రమేష్, గునుగంటి మల్లయ్య, లింగయ్య, శేఖర్,రాములు,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పట్టాభి ఫ్యూయల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జాజిరెడ్డిగూడెం నవంబర్08 (ప్రభాతవార్త)

పట్టాభి ఫ్యూయల్స్ తిమ్మాపురం ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి మరియు ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 126 మంది రోగులను పరీక్షి ంచి, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్యులుగా శరత్ చంద్ర, మణికంఠ, రేవతి, వంశీ కృష్ణ, మయూరి చంద్ర సేవలందించారు.అలాగే ఎస్సి ఎల్ కంపెనీ నుండి రమేష్ నాయక్, బీపీసీఎల్ సేల్స్ ఆఫీసర్ బి.భవాని, బంక్ యజమాని హిమబిందు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన పట్టాభి ఫ్యూయల్స్ నిర్వాహకులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రంలో పరిశీలన



తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని ఐకెపి పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పరిశీలించారు. అనంతరం వడ్ల హేమశాతం పరిశీలించి వడ్లకు తేమ శాతము 17 వచ్చేవరకు ఆరపోసుకోవాలని రైతులకు సూచించారు మరియు తాలు లేకుండా మిషన్లో పట్టుకోవాలని సూచించడం జరిగినది తాలు లేకుండా మరియు 17 తేమ శాతం వచ్చినటువంటి ధాన్యాన్ని వెంటనే కాంటా లు చేయవలసినదిగా సెంటర్ ఇన్చార్జి ను ఆదేశించడం జరిగింది సెంటర్ ఇన్చార్జి మల్లయ్య మరియు రైతులు సుధీర్ రావు ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాగారం నవంబర్ 8 ప్రభాతవార్త.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి పథం వైపు నడుస్తుందని పేర్కొన్నారు ప్రజల ఆదరణతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలను చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగ దొడ్డ దశరథ చిప్పలపల్లి మల్సూర్ షేక్ వలి బండ గొర్ల కుమారస్వామి చాగంటి రాజు కొలిపాక సాయికుమార్ చిప్పలపల్లి ఉపేందర్ కన్నెబోయిన నాగరాజు దున్నపోతుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బోరబండ, రాజ్ నగర్‌లో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

జాజిరెడ్డిగూడెం నవంబర్08(ప్రభాత వార్త)



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం బోరబండ, రాజ్ నగర్ ప్రాంతాల్లో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మందుల భాను కిరణ్, తిర్మలగిరి మార్కెట్ కమిటీ సభ్యులు భైరబోయిన సైదులు, తిమ్మాపురం మాజీ సర్పంచ్ జీ.డి. వీరాస్వామి, మండల నాయకులు భైరబోయిన మహారాజ్, దల్వాయి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు ప్రజలతో సమావేశమై, పార్టీ అభ్యర్థి విజయాన్ని సాధించేందుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ

చౌటుప్పల్, నవంబర్ 7 (ప్రభాతవార్త).

చౌటుప్పల్ మండలంలోని జై కేసారం హాసన్ గూడెం గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలకు చెందిన సుమారు 250 మంది విద్యార్థులకు శుక్రవారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికీలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్ లాబరేటరీస్




యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దశరథ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, శోభ, వెంకటేశ్వర్లు, బి గోపి, జి వెంకటేశ్వర్లు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ వార్త

## స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చింది వందేమాతర గేయం

డాక్టర్ చినుకని శివప్రసాద్

చౌటుప్పల్, నవంబర్ 7 (ప్రభాతవార్త).

స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయమని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. బంకిం చంద్ర ఛటర్జీ రచించి నేటికీ 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా మండల పరిధి పంతంగి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులతో కలిసి వందేమాతరం గేయం ఆయన ఆలపించారు. ఆయన మాట్లాడుతు..వందేమాతర గీతం 150 ఏళ్లుగా భారతీయుల హృదయాలు



సజీవంగా ఆలపిస్తూనే ఉండడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో రైతులు చినుకని నర్సింహా, వెంకటేష్, సాయిలు, మల్లేష్, అనిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీ దావుల వీరప్రసాద్ యాదవ్

జాజిరెడ్డిగూడెం నవంబర్08(ప్రభాతవార్త)



జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలోని వి కె ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి కాసర్లపహడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు షేక్ నజీర్, ఫౌజియా బేగం వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి సుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలో బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారిసంస్థ

నారాయణపురం నవంబర్ 7(ప్రభాతవార్త.

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యము వేగవంతంగా కాంటాలు చేయాలని మండల ప్రత్యేక అధికారి బిజెపి ఆదేశించారు. మండలంలోని గుడిమల్కాపూర్ సర్వేలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా కాంటాక్ట్ చేయాలని కాంటాలు అయిన పిదప మిల్లులకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం



గుడిమల్కాపూర్ లోని ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మమత, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

మోతె. నవంబర్ 8 (ప్రభాతవార్త.




.మోతె మండల పరిధి లోని విభలాపురం గ్రామంలో శుక్రవారం మద్యం మత్తులో భార్యను హత్య చేసిన ఘటనలో శనివారం నిందితుడు బందెల్లి ని మునగాల సి ఐ రామకృష్ణారెడ్డి, మోతె ఎస్సై అజయ్ కుమార్ అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి విచారణ అనంతరం కోర్ట్ కు రిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మోతె పోలీసులు ఉన్నారు

## బైరు వెంకన్నకు ఘన స్వాగతం

చౌటుప్పల్, నవంబర్ 8(ప్రభాతవార్త.

ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ గారి (మ్యూజికల్ ఈవెంట్ )సంగీత కార్యక్రమానికి సూర్యాపేట నుంచి రామోజీ ఫిలిం సిటీకి వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్అఖిల భారత చిరంజీవి యువత కార్యనిర్వాహణ అధ్యక్షులు బైరు వెంకన్న కి చౌటుప్పల్ లో ఘనంగా స్వాగతం పలికారు. చిరంజీవి అఖిల భారత యువత ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు మున్ముందు చేసే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అవయవ దాన కార్యక్రమం ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పర్నె శివారెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రమేష్ ,పెద్దగొని లింగస్వామి, గంగాపురం మహేశ్,చెరుకు లింగస్వామి, కానుగు గణేశ్, సంజయ్, శ్రీకాంత్, శివ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

తిరుమలగిరి నవంబర్ 8 (ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సంకపల్లి కొండల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ నాయకులు రామ్ గౌడ్ ఎల్సోజు నవీన్ లింగయ్య మెతుకు నరసింహ డి నరసింహ మాసంపల్లి మోహన్ జంపాల బిక్షం కిష్టా నాయక్ రాములు వీరు నాయక్ రవి కన్నెబోయిన మల్లయ్య గాదెలబోయిన లింగయ్య సంపత్ వనగండ్ల సాయి ముస్తఫా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అర్వపల్లిలో ఘనంగా యువజన కాంగ్రెస్ సేవా కార్యక్రమాలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 08(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అర్వపల్లి చౌరస్తాలో సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ నాయకుడు సాయిని మనోహర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అలాగే అదే సందర్భంగా అర్వపల్లిలోని బాలుర వసతి గృహంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, 20 మంది విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

.నూతనకల్.. నవంబర్ 08 (ప్రభాతవార్త.



.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని లింగంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద శనివారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేశారని ఆ దిశగానే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, బండపల్లి సాగర్, మిర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు మన్నెం దశరథ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు సామ సుధాకర్ రెడ్డి, ఇరుగు కిరణ్ కుమార్, వేల్పుల వెంకట మల్లు, గుణగంటి వెంకన్న, కొరివి గంగయ్య యాదవ్, మండల కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, వేల్పుల రఘు, బయ్య గణేష్, బండపల్లి మహేష్, బండపల్లి చందు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో దూసుకుపోతున్న గురుకుల బాలికలు

**లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి**
**క్రీడల్లో గెలుపొందిన బాలికలకు బహుమతుల ప్రధానం**
**జోనల్ మీట్ ముగింపు సమావేశంలో జోనల్ ఆఫీసర్ అరుణకుమారి**

*నడిగూడెం, నవంబర్ 8, ప్రభాతవార్త :*







సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న బాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ సొసైటీకి, రాష్ట్రానికి, పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ ఆఫీసర్ హెచ్. అరుణ కుమారి అన్నారు. 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ మూడు రోజులుగా నడిగూడెం గురుకుల పాఠశాలలో నిర్వహించగా శనివారం ముగిసింది. ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ స్థాపకుడు ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో చదువుకోవటం తమ అదృష్టం అన్నారు. క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. గురుకుల సొసైటీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడల్లో రాణించేలా జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని న్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకున్నప్పుడు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగితే ఎదగవచ్చని పేర్కొన్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని 9 పాఠశాలల విద్యార్థులు 765 మంది మూడు రోజులు వివిధ క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాలను చాటుకున్నారని అన్నారు. స్నేహ భావాన్ని, ఐక్యమత్యాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు తోడ్పడతాయన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించాలని అందరి ప్రశంసలను పొందాలని అన్నారు. జోనల్ మీట్ విజయవంతానికి సహకరించిన పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ప్రధాన ఆచార్యులను, ఉపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు. సహకరించిన మండల అధికారులకు,ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. విద్యార్థుల గురించి ఆమె ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది. గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎంతోవ ంది ఉన్నత స్థాయిలో ఉన్నట్లు ఆమె తెలియజేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమ ప్రధానం చేశారు. సర్టిఫికెట్లు అందజేశారు. జోనల్ అధికారి అరుణకుమారి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతమ్మ, తదితరులను ఈ సందర్భంగా పాఠశాల తరఫున సన్మానించారు. క్రీడలను విజయవంతం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ, సిహెచ్. పద్మ, నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, డాక్టర్ విద్యాసాగర్, ఎస్సై అజయ్ కుమార్ ఆయా పాఠశాలల ప్రధాన ఆచార్యులు అరుణ, సుష్మ, డి వెంకటేశ్వర్లు, శ్రీరామ్, వరలక్ష్మి ్ర, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి లో సీఎం రేవంత్రెడ్డి జన్మదిన వేడుకలు

*చందుర్తి ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు, శ్రీ లక్ష్మీ ్ర వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు కేకు కోసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ముఖ్యమంత్రి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం మల్లేశం,ముస్కు మల్లారెడ్డి, ఏనుగుల లచ్చిరెడ్డి, డాక్టర్ అజీమ్, లింగంపల్లి బాబు, అన్వర్, పల్లపు ఇసాక్, అంబాల దాసు, కుమ్మరి ఆశయ్య పాల్గొన్నారు.

## నిషేధిత గుడుంబా పట్టివేత

**వేములవాడ రూరల్ ఎస్ఐ**

*వేములవాడ రూరల్ ప్రభాతవార్త*

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ మండలంలో పోలీసుల తనిఖీలు క్రియ శీలకంగా కొన సాగుతున్నాయి. వట్టెంల వద్ద వాహన తనిఖీల సమయంలో నిషేధిత గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మల్లేశం వద్ద నుంచి పోలీసులు 3 లీటర్ల నిషేధిత గుడుంబాతో పాటు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను రూరల్ ఎస్ఐ వెంకట్రాజం పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిషేధిత మద్యం రవాణాపై ఎవరినీ వదిలేది లేదని కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్రాజం హెచ్చరించారు.

## ఆర్య క్షత్రియ గ్రామ కమిటీ ఎన్నిక

*చందుర్తి నవంబర్ 8: ప్రభాతవార్త*

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఆరె క్షత్రియ గ్రామ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొకిడే సత్తయ్య, ఉపాధ్యక్షులుగా మొకిలే సత్తయ్య, క్యాషియర్ బొరుగయ రాజు,సలహాదారుని గా లాండే లింగన్న, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ రామన్న, కార్యదర్శిగా శేఖర్ లను ఎన్నుకున్నట్లు ఆర్య క్షత్రియ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ కుసుంబ జనార్ధన్, లాండే సత్తయ్య, తిరుపతి,

## ప్రథమ చికిత్స వైద్యుల సేవా సంఘం పేరుతో

## చందాలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

*పెగడపల్లి, ప్రభాతవార్త:*

ప్రథమ చికిత్స వైద్యుల స్వచ్ఛంద సేవా సంఘం పేరుతో కొంతమంది ఆర్.ఎం.పి పిఎంపీలు చందాలు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చినట్లు ప్రథమ చికిత్స వైద్యుల స్వచ్ఛంద సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిమల్లె మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స వైద్యుల సేవా సంఘం పేరుతో ఎవరైనా చందాలు వసూలు చేస్తే మా దృష్టికి తీసుకురావాలని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారిని నమ్మి అమాయక ప్రజలు మోసపోవద్దని పేర్కొన్నారు.

## గణపతి ఆలయంలో అభిషేకం.

*ధర్మపురి ,ప్రభాతవార్త.*



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గల శ్రీ గణపతి ఆలయంలో శనివారం అర్చకులు అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో స్వామివారికి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించిన అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తల మండల సభ్యులు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్లు సద్వినియోగం చేసుకోవాలి

*.బుగ్గారం ప్రభాత వార్త 7*

పాఠశాలలో చదువుతున్న ్ల విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5 నుండి 8 వ తరగతి వరకు బాలికలకు నెలకు 150 చెప్పిన 10 నెలలకు 1500 రూపాయలు మరియు బాలురకు నెల కి 100 రూపాయల చొప్పున 10 నెలలకు 1000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది.ఇది ప్రైవేటు పాఠశాలలకు వర్తించదు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదవ ుతున్న 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు బాల బాలికలకు నెలకు 300 రూపాయలు చొప్పున 10 నెలలకు 3000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది.విద్యార్థులకు వారి స్వంత బ్యాంకు ఖాతా ఉండాలి

## ప్రజలకు సేవ చేయడమే ప్రత్యేక గుర్తింపు

*మిర్యాలగూడ. నవంబర్ 8 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం ఆలగడప క్లస్టర్ లో పదేళ్లుగా విధులను నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఆలగడప క్లస్టర్ సిసి మదుపు అన్నపూర్ణను మండల సమాఖ్య ఘనంగా సన్మానించారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం గుంటి దిలీప్ కుమార్, నిజాముద్దీన్ లు మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమన్నారు. పనిచేస్తున్న ఉద్యోగ విధుల్లో ప్రజలకు సేవలందించి విజయం సాధించడమే ఉద్యోగి గొప్పతనం అన్నారు. అంతే కాకుండా సన్మాన గ్రహీత మదుపు అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించడమే నా లక్ష ్యమన్నారు. సన్మానించిన మండల సమైక్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు రవి, నాగయ్య బుచ్చమ్మ,మండల సమైక్య ఎం ఎస్ ఓ.బి వివో ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మద్దిన సందర్భంగా జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ధ్యేయంగా నిరంతం ప్రజలకోసం పరి తపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందంగా ఆరోగ్యంగా ఉండి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలనీ ఆకాంక్షి ంచారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ భీమ సంతోష్, వైస్ ఛైర్మన్ పురపాటి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురంశెట్టి గౌతం,మార్కెట్ డైరెక్టర్లు కట్ట లక్ష ్మణ్ రావు, అత్తెన శివయ్య, కొక్కుల జలందర్,మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కస్తూరి హరి కిరణ్, అవునూరి శ్రీధర్,నాయకులు రావల్లి గంగన్న,కొండ్ర గంగారెడ్డి,తడగొండ విజయ్,కాసారపు ప్రవీణ్ గౌడ్,చిర్ర దిలీప్,తాడూరి సత్యనారాయణ,నేరెళ్ల మహేష్, విజయ్, శ్యామ్,లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఇసుక దందా జోరు...

## పట్టించుకోని అధికారులు

*మోతె.. నవంబర్ 9 ప్రభాతవార్త.*







.మోతె మండలంలో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా జరుగుతుంది. ఇసుక తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు ... మండలంలో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలు చందంగా సాగుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలేరు వాగులో చేరిన ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది. మండలం లో కూడలి, రంగాపురం తండా, రావికుంట తండా, నరసింహపురం, ఉర్లుగొండ, తుమ్మగూడెం అన్నారిగూడెం గ్రామాల వెంబడి పాలేరు వాగు ప్రవహిస్తుంది. పాలేరు వాగు సుమారుగా 10 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పాలేరు వాగులో నీరు ఉన్నప్పటికీ కొన్ని మీటర్లు నీట మునిగి తెప్పల సహాయంతో ఇసుకను వంతెనపై అద్దెలుగా పోసి ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లు లేకపోవడంతో అక్రమార్కులకు కలిసివచ్చింది. రాత్రి 8 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు ట్రాక్టర్లను గ్రామాల మీదుగా నడపడంతో శబ్దానికి నిద్ర పట్టడం లేదంటూ ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. మితిమీరిన వేగంతో,అర్ధరాత్రి దాకా అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. గనులు ,రెవిన్యూ, పోలీస్ శాఖలు పట్టించుకోకపోవడంతో పాలేరు వాగులోని ఇసుక లూటీ అవుతుందని స్థానికులు వాపోతున్నారు.ఇసుతరలిస్తున్న ట్రాక్టర్లతో గ్రామాల్లోని రహదారులు ఛిద్రమవుతున్నాయని జనం గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారే కరవయ్యారు. మండలంలోనిత్యం వందకు ట్రాక్టర్ల తో ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతూ అక్రమార్కులు రూ. లక్షల్లో దండుకుంటున్నారు. ఉర్లుగొండనర్సింహాపురం గ్రామాల మధ్య రూ.2 కోట్లతో నిర్మించిన వంతెన కింద భాగంలో జోరుగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. దీంతో వంతెన సామర్థ్యానికి ముప్పు పొంచి ఉంది. ఇసుక తవ్వకంతో వంతెన పిల్లర్లు బలహీనపడి ఉధృతంగా వరదలు వచ్చినప్పుడు వంతెనకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రవాణా దూరాన్ని బట్టి రూ.5 వేల నుంచి రూ.7వేలు వరకు ఆర్జిస్తున్నారు. వాగులో ఉన్న ఇసుక నిల్వలను తవ్వడం వల్ల మండలంలో అనేక గ్రామాలకు భూగర్భజలాలు అందనంత లోతుకు వెళ్లి తద్వారా సాగునీటి లభ్యత కరవయ్యే ప్రమాదముంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానిక ప్రజలు, రైతులు కోరుతున్నారు.

### అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

వెంకన్న ,తహశీల్దార్ ,మోతె.. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ వెంకన్న అన్నారు. పాలేరు వాగులో ఇసుక రవాణకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఎవరినైనా ఉపేక్షి ంచేది లేదని, ఆక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పరేషాన్ లో మిల్లర్లు

## బ్యాంకు గ్యారంటీ లు ఇవ్వాల్సిందే
## ఎగుమతులు లేక మిల్లుల్లో పేరుకపోతున్న బియ్యం
## స్టాక్కోట్లలో పేరుకబోతున్న మిల్లింగ్ చార్జీలు
## సీఎంఆర్ పైననే ఆధారపడి కొనసాగుతున్న అత్యధిక మిల్లులు
## ఆరేళ్లుగా పేరుకుపోయిన బకాయిలుఖాళీ
## బస్తాలను సాకుగా చూపుతున్న సివిల్ సప్లై శాఖ

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

పరేషాన్లో ఉన్న మిల్లర్లు ఇప్పుడు రెండు వైపుల కత్తిలా ఇరుక్కున్నారు. ఒకవైపు బ్యాంకు గ్యారంటీలు తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తే, మరోవైపు ఎగుమతులు నిలిచిపోవడంతో మిల్లుల్లో లక్షల క్వింటాళ్ల బియ్యం స్టాక్గా పేరుకుపోతోంది.సీఎంఆర్ (సివిల్ సప్లైస్ మిల్లింగ్ రైస్) పైనే ఆధారపడి కొనసాగుతున్న యాదాద్రి జిల్లాలో ఎక్కువ శాతం మిల్లులు ఈ సీజన్లో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మిల్లర్లు చెబుతున్నదేమిటంటే ఆరేళ్లుగా మిల్లింగ్ చార్జీలు బకాయిగా ఉన్నాయి, ప్రభుత్వ విభాగాలు ఆ బకాయిలను విడుదల చేయకపోవడంతో బ్యాంకు లావాదేవీలు స్తంభించిపోయాయిని పలువురు రైస్ మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖాళీ బస్తాలు అందుబాటులో లేవని సాకుగా చూపిస్తూ సివిల్ సప్లై శాఖ బియ్యం లిఫ్టింగ్ను వాయిదా వేస్తోందన్న ఆరోపణ సైతం లేకపోలేదు .దీని ఫలితంగా మిల్లుల్లో రైస్ కుప్పలు పేరుకుపోతున్నాయి. వాతావరణ మార్పుల వల్ల బియ్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిల్లర్ల సంఘాలు ఇప్పటికే పలు మార్లు సివిల్ సప్లై శాఖకు, మార్కెటింగ్ డిపార్ట్మెంట్కు లేఖలు రాసినా ఫలితం లేకపోవడంతో, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఎగుమతులు లేక మిల్లుల్లో బియ్యం స్టాక్ పేరుకుపోతోంది.కోట్లలో మిల్లింగ్ చార్జీలు బకాయిగా ఉన్నాయిసీఎంఆర్ పైననే ఆధారపడిన మిల్లుల ఆర్థిక పరిస్థితి క్షీ ణిస్తోందిరైస్ మిల్లర్లు తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారు. కేంద్రం నుంచి బియ్యం ఎగుమతులు నిలిచిపోయిన తర్వాత రాష్ట్ర సివిల్ సప్లై శాఖకు మిల్లింగ్ చేసిన బియ్యం డెలివరీ ఆలస్యమవుతుండటంతో, మిల్లుల్లో లక్షల టన్నుల బియ్యం నిల్వలుగా పేరుకపోతున్నాయి.మిల్లర్లు చెబుతున్నట్లుగా, ఆరేళ్లుగా ప్రభుత్వం చెల్లించాల్సి న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ బిల్లులు, డ్రైయింగ్ ఖర్చులు తదితరాలు కోట్ల రూపాయల్లో బకాయిలుగా ఉన్నాయి. ప్రతి ఏడాది బియ్యం రికవరీ రేటు, క్వాలిటీ చెక్ పేరుతో కొంత మొత్తాన్ని వాయిదా వేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం, చివరకు సీఎంఆర్ తీసుకోవడంలోనే నిమగ్నమైందని మిల్లర్లు ఆరోపిస్తున్నారు.

# గర్భిణీలు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలి

## ..ఇంపాక్ట్ నా రీసెల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీల

*నేరేడుచర్ల నవంబర్ 8 ప్రభాతవార్త*



గర్భిణీలు వైద్యుల సూచనలు పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఇంపాక్ట్ నారీ సెల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత సూచించారు, ఆమె శనివారం నేరేడుచర్ల లోనిప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రము1 లో గర్భిణీలకు పలు సూచనలు ఇచ్చారు, తీసుకునే ఆహారంలో సరైన పోషక విలువలు ఉండాలి, పాలు, పండ్లు, గుడ్లు , ఆకుకూరలు,కూరగాయలు మొలకలు డ్రై ఫ్రూట్స్ తదితర పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుందని, మానసికంగా కూడా చాలా దృఢంగా ఉండాలి, చిన్న చిన్న విషయాలకి ఎక్కువగా ఆలోచిస్తూ ఉంటారు, చాలా వత్తిడికి కి గురి అవుతూ ఉంటారనిఅలాంటి ఆలోచనలకు దూరంగా ఉండాలనీ తెలిపారు ఫోను లాప్ టాప్ లాంటి రేడియస్ కి సంబంధించిన వాటికి దూరంగా ఉండాలని ,ఎక్కువ సమయం యోగ మెడిటేషన్ ప్రకృతికి దగ్గరగా ఉంటూ ఆరోగ్య కేంద్రంలో ఎప్పటికప్పుడు సూచనల మేరకు పరీక్షలు చేయించుకుంటూ వ్యాక్సినేషన్లు వేయించుకోవాలని అన్నారు, డెలివరీ అయి శిశువు పుట్టిన తర్వాత కూడా ఇలాంటి ఆహార నియమాలు పాటించడం వల్ల మాత్రమే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్ పుష్పవతి ,రేణుక, ఆశా వర్కర్ పావని సీతమ్మ, గర్భిణీ స్త్రీలు, చంటిపిల్ల తల్లులు పాల్గొన్నారు.

# రామాలయానికి పల్లకి బహుకరణ

*హుజూర్ నగర్ రూరల్, నవంబర్08ప్రభాతవార్త*



పరిధిలోని లింగగిరి గ్రామంలోని రామాలయానికి స్థానిక భక్తులైన బబ్బెళ్లపాటి వెంకట రామారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శనివారం టేకు పల్లకిని బహుకరించారు. మొదట అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం విశ్వ క్సేనారాధన, పుణ్యాహవాచనం, కంకణ ధారణ చేశారు. నూతనంగా తయారు చేయించిన పల్లకికి సంప్రోక్షణ చేసి పూలమాలలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. సీతా,లక్ష్మణ సమేత రామచంద్రస్వామి పల్లకిలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. భక్తులే బోయిలుగా దేవాలయంలో జరిగే వివిధ ఉత్సవాలలో, పండుగలలో ఈ పల్లకిని వినియోగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.అనంతరం దాతను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి,స్వామి వారి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దామోదరా చార్యులు, అరుణకుమారి, వెంకట విశ్వనాథ రావు, నాగ మల్లేశ్వరి, వెంకట సాయి మహేశ్వర్, వెంకట విహిత, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల మేధాశక్తి పెరుగుతుంది

## నారాయణ పాఠశాల ప్రీమియర్ లీగ్ క్రీడల పోటీలను ప్రారంభించిన డి.ఎస్.పి ప్రసన్నకుమార్

*సూర్యాపేట టౌన్, నవంబర్ 08, ప్రభాతవార్త*

:క్రీడలతో విద్యార్థుల మేధాశక్తి శారీరక ఔన్నత్యాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శనివారం కూడా కూడా క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవెల్ క్రీడల పోటీలను డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఫ్లాగ్ హోస్టింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ఏజియంలు రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి యం వెంకటరమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవెల్ క్రీడల పోటీలను సూర్యాపేట నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి 8 బ్రాంచీలు క్రీడల పోటీల్లో పాల్గొన్నట్లు తెలియజేశారు. సూర్యాపేట ఈ ఎన్ సి ఎస్ ఓఎంసిఎస్ మిర్యాలగూడ ఓ ఎం సి ఎస్, ఈ ఎన్ సి ఎస్ నల్గొండ ఈఎంసిఎస్, ఓఎంసీఎస్, కోదాడ ఈఎంసిఎస్ చౌటుప్పల్ ఎంసిఎస్ నకిరేకల్ ఈ ఎం ఎస్ బ్రాంచీలోనే జోనల్ లెవెల్ కబడ్డీ, కోకో,క్యారం చెస్,రన్నింగ్, ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్టేట్ లెవెల్ లో పంపించడం జరుగుతుందని ఈ క్రీడల వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి శారీరక మానసిక ఉల్లాసంగా ఎంతో ఉత్సావంతంగా ఉంటారని నారాయణ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందు వసతులు ఉంటుందని ఈ క్రీడల వల్ల విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుటకు మానసిక ఉల్లాసంతో అల్లాదకరంగా ఉంటారని వీరి యొక్క మనసులో ఎలాంటి ఆలోచనలు





ఉండకుండా క్రీడల వల్ల ప్రశాంతమైన నిచ్చల స్థితిలో మనసును నిమగ్నమై ఎంతో చురుకుగా పాల్గొంటారని ఈ విధంగా ఉండటం వల్ల విద్యార్థు లు చదువుల్లో అన్ని రంగాల్లో బాగా రాణిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వివిధ బ్రాంచీల నుంచి వచ్చిన పిఈటిలు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.